యాదాద్రిశూడీని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ 2

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో డ్రైనేజీ పైపు కనెక్షన్ ఏర్పాటు చేయాలి 3

సూర్యాపేట ఆదివారం 22-09-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 209 పేజీలు: 4 వెల: రూ.1/-



# కొండా లక్ష్మణ్ బాపూజీకి సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,సెప్టెంబర్21నిజం చెపుతాం

తొలి, మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీని సీఎం రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. తన నివాసంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. 1969లో తన మంత్రి పదవిని సైతం వదులుకున్న త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయటంతో పాటు నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారన్నారు. కాగా, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఈ నెల 27న అధికారికంగా నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.

## 28న ఒకరోజు పర్యటనకు

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము
- రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,సెప్టెంబర్21 నిజం చెపుతాం

ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ్ర÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాజకీయ పెత్తనమే తిరుమల పవిత్రతకు దెబ్బ

**రాజకీయ పెత్తనం నుంచి టిటిడిని బయటపడేయాలి**



తిరుమల,సెప్టెంబర్21 నిజం చెపుతాం

తిరుమల తిరుపతి దేవస్థానాలకు ప్రత్యేకమైన వ్యవస్థ ఉంది. పేరుకు స్వతంత్ర బోర్డు ఉంటుంది కానీ.. ప్రభుత్వ కనుసన్నల్లోనే ఉంటుంది. టీటీడీ బోర్డుకు రాజకీయ నాయకుల్నే చైర్మన్లుగా నియమిస్తున్నారు. సభ్యులుగా రాజకీయ నేతలు, వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు ఉంటున్నారు. వీరే టీటీడీని నడిపిస్తారు. ఈవోగా ఐఏఎస్ అధికారి ఉన్నప్పటికీ కీలకమైన నిర్ణయాలు రాజకీయ పరంగానే సాగుతాయి. ఎందుకంటే ప్రభుత్వం ఆగ్రహిస్తే ఈవో పదవి ఉండదు. అందుకే ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీ నేతలు చైర్మన్లుగా. సభ్యులుగా ఉంటారు. ఈవో వారు చెప్పింది చేస్తారు. ఇక్కడే అక్రమాలకు బీజం పడుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే.. వేల కోట్ల బ్జడెట్ మాత్రమే కాదు.. కోట్లాది మంది హిందువుల మనోభావాలు కాపాడాల్సిన బాధ్యత ఉన్న సంస్థ. ఈ సంస్థకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చైర్మన్ గా వైవీ సబ్బారెడ్డి నాలుగేళ్ల పాటు ఉన్నారు. అలాగే రక్షణ శాఖలో పని చేస్తూ.. డిప్యూటేషన్ మీద ఏపీకి వచ్చిన ధర్మారెడ్డి పూర్తిగా ఐదేళ్ల కాలం అనేక సార్లు తన డిప్యూటేషన్ పొడిగించుకుంటూ తిరుమలలోనే కొనసాగారు చివరికి ఆయనకు ఈవో పోస్టింగ్ ఇచ్చారు. సహజంగానే సీనియర్ ఐఏఎస్‌లకు మాత్రమే ఈవో పోస్టింగ్ ఇస్తారు. అర్హత లేకపోయినా పదవి ఇచ్చారని కొంత మంది కోర్టుల్లోనూ పిటిషన్లు వేశారు. ధర్మారెడ్డి వ్యవహారశైలి... ఆయన టీటీడీలో పాతుకు పోవడంపై అనేక విమర్శలు వచ్చాయ. చివరిలో భూమన కరుణాకర్ రెడ్డిని టీటీడీ చైర్మన్ ను చేశారు. ఆయన పైనా అనేక ఆరోపణలు వచ్చాయి. మొత్తంగా ఐదేళ్ల పాటు టీటీడీ వివాదాల మయంగా మారింది.శ్రీవారి లడ్డూ ప్రసాదం ఉత్కృష్టమైనది. భౌగోళిక గుర్తింపు ఉన్న వంటకం. ఆ లడ్డూ పవిత్రత కాపాడటానికి అత్యంత నాణ్యమైన సరుకుల్నే కొనుగోలు చేయాలి. ఇది రోజువారీ అన్న క్యాంటీన్లు లేదా మధ్యాహ్న భోజనానికి సంబంధించిన టెండర్లు కాదు. అతి తక్కువకు ఇస్తామని టెండర్లు వేస్తే.. ఎలా ఇస్తారో ఆలోచించకుండా టెండర్లు ఇవ్వడం అనేది దుర్మార్గమైన విషయం. స్వచ్ఛమైన ఆవు నెయ్యి రూ. వెయ్యి వరకూ అవతుందని డెయిరీ నిపుణులు చెబుతారు. మరి టీటీడీ పెద్దలకు ఎందుకు తెలియలేదో కానీ. మూడు వందలకు.. నాలుగు వందలకు ఇస్తామని చెప్పగానే టెండర్లు ఇచ్చేశారు. క్క లీటర్‌కు వంద.. రెండు వందలు నష్టం చేసుకుని వేల లీటర్లు ఏ కంపెనీ మాత్రం సరఫరా చేస్తుంది. అత్యంత నాసిరకం.. కల్తీ నెయ్యిని సరఫరా చేసి దొరికిపోయారు. ఇది చిన్న విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలను దెబ్బతీసింది. టీటీడీలో గతంలో పని చేసిన పాలక మండళ్లు.. ఇలా రోజువారీ కొనుగోళ్లు..క్వాలిటీ అంశంలో జోక్యం చేసుకోవు. అధికారులే అత్యంత జాగ్రత్తగా ఉంటారు.

# లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

- ఎంతటి వారైనా కఠినంగా శిక్షించి తీరుతాం
- లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉంది
- అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు
- ఆరోపణలు వస్తే ఎదరుదాడితో జగన్ విమర్శలు
- మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు



అమరావతి,సెప్టెంబర్21నిజం చెపుతాం

తిరుమల లడ్డూ వ్యవహారంలో దోషులను వదిలేది లేదని, ఎంతటి వారైనా కఠినంగా చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి తీవ్రంగా స్పందించారు. తిరుమల లడ్డూ విషయంలో జగన్ చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఇది చాలా సున్నితమైన అంశం అని, దీనిపై లోతుగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రోజూ మూడుసార్లు పరీక్షలు చేశామని ఎవరిని మభ్యపెడుతున్నా రంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ ఏడు కొండలను.. రెండు కొండలు అన్నాడని.. అప్పుడు పోరాడామని సీఎం చెప్పారు. అమరావతిలో రూ. 250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదామని భావిస్తే.. దానిని కుదించా రన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పరీక్షలు, సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతామని సీఎం చెప్పారు.జగన్ పాలనలో దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేసే ఎన్నో దుస్సాహాలు చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తిరుమల వెంకన్న స్వామితో ఎవరూ ఆటలాడకూడద న్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు అన్నింటిలో తనిఖీలు చేపిస్తున్నామని సీఎం చెప్పారు. కిలో 600 రూపాయలు పైన అమ్మే నెయ్యి 320 రూపా యలకే ఎలా లభించిందని సీఎం ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేశారంటూ జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు.

# అమెరికా పర్యటనకు బయలుదేరిన భట్టి

**అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోకు హాజరు**




హైదరాబాద్,సెప్టెంబర్21నిజం చెపుతాం

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం అమెరికా, జపాన్ దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లింది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఆధునిక పద్ధతులు, లోతైన అధ్యయనంతోపాటు పెట్టుబడులను ఆహ్వానించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అధికారుల బృందం ఈ రోజు హైదరాబాద్ నుంచి అమెరికాకు బయలుదేరింది. ఈనెల 21 నుంచి అక్టోబర్ 4 వరకు పర్యటన కొనసాగనుంది. మైనింగ్, గ్రీన్ పవర్ విభాగాలకు సంబంధించి ఇంటర్నేషనల్ ఎక్స్-పోతోపాటు, ప్రముఖ కంపెనీల ప్రధాన కార్యాలయాల సందర్శన, పెట్టుబడిదారులతో డిప్యూటీ సీఎం సమావేశం కానున్నారు. ఈనెల 24,25 తేదీల్లో అమెరికాలోని లాస్‌వేగాస్‌లో జరగనున్న అంతర్జాతీయ మైనింగ్ ఎక్స్‌పోలో పాల్గొంటారు. అక్కడ వివిధ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. ఈనెల 26న లాస్ ఏంజెల్స్‌కు చేరుకుంటారు. ఈనెల 27న ఎడ్ వార్డ్స్, సన్ బోర్న్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ విధానాన్ని పరిశీలిస్తారు. ఈనెల 28వ తేదీన పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. ఈ నెల 29న టోక్యోకి చేరుకుంటారు. ఈనెల 30న స్థానిక పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తారు. అక్టోబర్ 1న పెట్టుబడిదారులతో వ్యక్తిగతంగా (వన్ టు వన్) సమావేశమవుతారు.

# 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం

- సొంత బావమరిది కంపెనీకి టెండర్లు కట్టబెట్టిన సిఎం
- బిజెపి ప్రభుత్వం విచారన జరపాలని కెటిఆర్ డిమాండ్




హైదరాబాద్,సెప్టెంబర్21నిజం చెపుతాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయట పెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు.

# ఢిల్లీ సిఎంగా అతిశీ ప్రమాణం



న్యూఢిల్లీ,సెప్టెంబర్21నిజం చెపుతాం

దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు.

## విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి



–తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ ఆరోపణలపై గంభీర వివరణ

మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)

తిరుమల తిరుపతి దేవస్థానం, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైయున్న ఈ పవిత్ర ప్రదేశంలో శ్రీవారికి ప్రీతిపాత్రమైన లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు మరియు కల్తీ నెయ్యి వినియోగం జరుగుతోందని వస్తున్న వార్తలు, భక్తకోటి హిందువుల మనసులో తీవ్ర అవస్థలను కలిగిస్తున్నాయి. ఈ కల్తీ విషయం నిజమైతే, అది హిందూ ధర్మంపై భారీగా కుట్ర జరుగుతోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లడ్డు ప్రాముఖ్యతను తగ్గించడం, టీటీడీపై కోట్లాది భక్తుల విశ్వాసాన్ని కూల్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి దుష్టమైన పనిని కొనసాగించడానికి ఉన్నత స్థాయి వ్యక్తుల పాత్ర తప్పనిసరిగా ఉండాలని, అందువల్ల ఇతర రాష్ట్రాల్లో విచారణ జరగాల్సి ఉందని భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ శాఖ అభిప్రాయపడింది. పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, జిల్లా నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, మదన్ మోహన్, రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, కొండేటి శేఖర్, అజయ్, యువ మోర్చా రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ చిల్లంచర్ల అభి, మేడి నవీన్, అశోక్, మనిలాల్, బొట్టు సోములు, రాజి రెడ్డి, లక్ష్మారెడ్డి, కంచుకొమ్ముల వేణు, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరాజు శివ, పెద్ద బోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సిబిఐతో సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉన్నట్లు మిమ్మల్ని కోరుతున్నారు.

## సీపీఎం పార్టీ సానుభూతి పరుడు ఎల్లయ్య మృతి



–సంతాపం తెలిపిన సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)

సీపీఎం పార్టీ సానుభూతి పరుడు, సుందర్ నగర్ కు చెందిన చెరుకుపల్లి ఎల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డీ సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించిన వారిలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి, పెయింటింగ్ ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు మంద రాజు, కురుమేడు సోములు, వల్లభట్ల సురేందర్, శివ, మల్లయ్య, క్రాంతి, బాలకృష్ణ, ఎల్లయ్య, సతీషు తదితరులు ఉన్నారు.

మరణం పట్ల ఉన్న సంతాపం, కుటుంబానికి శ్రద్ధాంజలిగా మారింది.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి: ఘన నివాళులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్వర్యంలో, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 12వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించబడ్డాయి.

బాపూజీ, తన జీవితమంతా తెలంగాణ పక్షంగా నిలబడ్డ మహానేత, మూడుతరాల ప్రజలకు ఉద్యమ వారధిగా నిలిచారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి గా తన పాత్రను ప్రదర్శించి, పద్మశాలి ముద్దుబిడ్డ గా ప్రజలకు సేవ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రాపోలు వెంకటేశ్వర్లు, కన్వీనర్‌గా కొంగరి నారాయణ పాల్గొన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా జిల్లా లక్ష్మీనారాయణ, వాలుగొండ బ్రహ్మంగారు, పున్న వెంకటేశ్వర్లు గురుస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిని ప్రసాద్, మీడియా %ఊ% ప్రచార కార్యదర్శి రావిరాల శ్రీనివాస్, గుంటి బ్రహ్మయ్య, బొల్లా రామ నర్సయ్య, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు సక్షమంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి కుల బాంధవులందరూ తమ సమర్పణతో ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యాదాద్రిశూడీని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్




యాదగిరిగుట్ట, సెప్టెంబర్21 (నిజం చెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినీ సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన వెసులుబాటు కల్పించి ప్రధాన ఆలయంలో స్వయంభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా, ఆలయ ఈవో భాస్కర్ రావు స్వామి వారి ఫోటో అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా బీసీ జేఏసీ నివాళులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)

ఈ రోజు చేనేత పితామహులు, స్వాతంత్ర సమర యోధులు మరియు తెలంగాణ తొలి మలి ఉద్యమకారులు స్వర్గీయ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 12వ వర్ధంతి సందర్భం గా బీసీజెఎసి ఆధ్వర్యంలో, మారం శ్రీనివాస్ అధ్యక్షతన వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, “కొండ లక్ష్మణ్ బాపూజీ తమ జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని, పోరాటంలో ఉన్నా, చట్టసభల్లో ఉన్నా, ప్రజా సంక్షేమం కోసం ఆయన అనుక్షణం పరితపించారని” తెలిపారు. ఆయన సాహసాన్ని, సేవా పణి ని కొనియాడుతూ, “తెలంగాణ ఉద్యమంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించి, తెలంగాణ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నార” అన్నారు.

తన జీవితంలో పేద ప్రజలకు అనేక సేవలందించిన కొండ లక్ష్మణ్ బాపూజీ, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన మహానేతగా గుర్తించారని ఆయన అన్నారు. “వారి జీవితాశయాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి” అని స్ఫూర్తిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %జుఇ% ఎమ్మెల్యే విజయ్ సింహారెడ్డి, బీసీ సంఘం నాయకులు చిరుమర్తి కృష్ణయ్య, చిలుకూరి బాలు, స్కైలాబ్ నాయక్, పసుపులేటి శ్రీనివాస్, తమ్ముడు బోయిన అర్జున్, చంద్రమౌళి, డాక్టర్ రాజు, మాలమహానాడు రవి, జయరాజ్, క్యామ వెంకటేశ్వర్లు, నాగభూషణం, రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీరాములు గౌడ్, పున్న రాములు, ఈశ్వర చారి, పాండు, బ్రహ్మచారి, రాంప్రసాద్, మహేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకన్న గౌడ్, కుమ్మరి వెంకన్న, చిలుకూరు శ్యామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం, కొండ లక్ష్మణ్ బాపూజీ యొక్క గొప్పతనం, సమాజానికి చేసిన సేవలను ప్రస్తావిస్తూ, ఆయన ఆదర్శాలను ప్రేరణగా తీసుకునేలా ప్రోత్సహించింది.

## బీజేపీ సభ్యత్వానికి అపూర్వ స్పందన...జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్



రాజాపేట, సెప్టెంబర్ 21(నిజంచెపుతాం)

రాజాపేట మండలంలో పలు గ్రామాలలో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. రాజపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజపేట మండలం రఘునాథపురం, బొందుగుల, బసంతపురం గ్రామంలలో గడప గడపకు తిరుగుతూ సభ్యత్వాల నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జ రామచంద్రము, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, బోగ పాండు, కట్కం నగేష్, బూరల శ్రీనివాస్, గొట్టి పాముల శ్రీనివాస్, బొద్దుల విజయ్, చింతకింది వెంకటేష్, పెండం బాలకృష్ణ, వెంగల్ దాస్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల రాజు ఐఏఎస్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే బీర్ల



ఆలేరు సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)

కొప్పుల రాజు ఐఏఎస్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా దీని శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్.పీ.ఆర్.పీ గురుకుల పాఠశాలలో మెరిట్ అవార్డ్స్ ప్రోగ్రాం మరియు కెరియర్ గ్రేడెన్స్ వ్యక్తిత్వ వికాసము పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. 8వ,9వ,10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన మొదటి, రెండవ మరియు మూడు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలను ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం విద్య లో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో యాదాద్రి జిల్లాలో మెడికల్ కాలేజీ నీ మంజూరు చేయడం జరిగింది. ప్రిన్సిపల్ వెంకటమ్మ, వైస్ ప్రిన్సిపల్ జి.అనుపమ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ ఫర్జానా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయరాం, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఎం జె పి కే.సురేఖ, స్కూల్ అసిస్టెంట్ మొరిగాడి గీతాదేవి, స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ పో రెడ్డి రంగయ్య వీరందరికీ శాలువాతో ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే. దీన శరణ్య సేవా సంస్థ చైర్మన్ చైర్మన్ చింతల సాయిబాబా గత 25 సంవత్సరాల నుండి పేద విద్యార్థుల కొరకు విద్యాభివృద్ధి కొరకు పని చేస్తున్నందుకు గాను వారిని ఘనంగా సన్మానించారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కోటి శేఖర్



రిపోర్టర్ కృష్ణ, సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21, (నిజంచెపుతాం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు లోని కోతులారం గ్రామానికి బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కోటి శేఖర్, హైదరాబాదులోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించాలి



తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ తెల్కలపల్లి పెంటయ్య

రిపోర్టర్ కృష్ణ, సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కు అపూర్వ స్పందన. తపస్ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య, తపస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా, మాట్లాడుతూ

ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీచేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుంది. కాలం చెల్లిన 2015 నాటి రేషనలైజెషన్ నిబంధనలను అమలు చేయాలని 10కి1టీచర్, 60 వరకు 2 టీచర్లు అనే నిబంధనతో ప్రాథమిక పాఠశాలలు ఏ విధంగా బలోపేతం చేయాలో అధికారులే సూచించాలి, బడుగు బలహిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య ను దూరం చేసే కుట్రలో భాగంగానే ఈ ఉత్తర్వులు ఇచ్చినట్లుగా బావించవలిసి వస్తుంది ఏది ఏమైనా ఈ ఉత్తర్వులు ఇవ్వడం దురదృష్టకరం ప్రాథమిక పాఠశాల లకు సంఖ్యతో సంబంధం లేకుండా 50 లోపు విద్యార్థులు ఉన్న స్కూల్స్ కు 3 ఉపాధ్యాయులను 50 నుండి 100 వరకు ఉన్న స్కూల్స్ కు 5 గురు ఉపాధ్యాయులను కేటాయిస్తూ ప్రతి పాఠశాలకు ఒక హెచ్ఎమ్, పోస్టును మంజూరు చేయాలి. ప్రాథమిక పాఠశాలలకు ఈ

ఉత్తర్వుల అమలు సహేతుకముకాదు అని తెలియజేస్తూ మన రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం చేసిందని తెలియజేశారు. కార్యక్రమం లో తపస్ జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, సంస్థాన్ నారాయణపూర్ మండల అధ్యక్షులు మన్నెం నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వట్నాల కుమారస్వామి, అశోక్ రెడ్డి, బేతి శ్రీనివాసులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



రిపోర్టర్ కృష్ణ, సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21, (నిజం చెపుతాం): భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి దశ, మలిదశ పోరాట యోధులు, తెలంగాణ రాష్ట్రం కోసం, మంత్రి పదవిని పూచిక పుల్లల తీసి రాజీనామా చేసిన, తెలంగాణ జాతిపిత, తెలంగాణ పద్మశాలి ముద్దుబిడ్డ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, 12వ వర్ధంతి. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండలం మాజీ సర్పంచుల పోరం రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగ ప్రధాన కార్యదర్శి, గడ్డం నరేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల పల్లి మండలంలో డీసీఎం ఢీకొట్టడంతో వ్యక్తి

మాడుగుల పల్లి మండలం సెప్టెంబర్ 21 (నిజం చెప్తాం)

మాడుగుల పల్లి మండలంలో అతివేగంగా వస్తున్న డీసీఎం బైకుపై వెళ్తున్న శేఖర్ అనే వ్యక్తిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు మడుగులపల్లి మండలంలో హిందువుల గ్రామానికి చెందిన పుట్ట శేఖర్ గా గుర్తించారు ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు భార్య ఫిర్యాదు మేరకై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు

## పుట్టపాక గ్రామంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



రిపోర్టర్ కృష్ణ, సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 21( నిజం చెవుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పుట్టపాక గ్రామంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చిన్న కొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మన నారాయణపురం మండలానికి ఎన్నో సేవలు చేశారు. అట్లనే దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారు తొలి దిశ మలిదిశ తెలంగాణ పోరాటానికి తొలి ఉద్యమకారుడు అయ్యాడు 1969లో తెలంగాణ ఉద్యమాన్ని వదిలేస్తే ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్న కానీ వద్దన్నటువంటి మహా గొప్ప వ్యక్తి పదవుల కంటే తెలంగాణ రాష్ట్రమే కావాలన్నా ఏకైక నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ యొక్క సేవలను మరువలేవని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గజం సత్యనారాయణ, గజం నరసింహ్మా, గజం రమేష్, పిట్ట కృష్ణ, దేప ప్రవీణ్ రెడ్డి, కోడి యాదగిరి, కానుగుల వెంకటేష్, పెంబర్ల కృష్ణ, జెల్లమార్ కొండయ్య, గూడెల్లి బాలరాజు, కొలను వెంకటేష్, గంజి సునీల్, కర్నాటి ప్రవీణ్, పున్న చంద్రశేఖర్, గూడ పవన్, భయ్యా శేఖర్, అవారీ సుబ్బారావు, గంజి కృష్ణయ్య, బోల్లపల్లి లక్ష్మణ్, రావిరాల సత్యనారాయణ, గజం ప్రభు, మిరియాల కరుణాకర్, గంజి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్21, (నిజంచెపుతాం):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని,కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు పద్మశాలి నాయకులు .ఈ యొక్క కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,విడం వెంకటేశం,సంఘం మేనేజర్,సురపల్లి జనార్ధన్,వంగరి రఘు,సూరపల్లి శివాజీ,సురపల్లి వెంకటేశం,మేకని రామకృష్ణ,దోర్నాల అంజయ్య,సుర పెల్లి జవహర్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,పగిడి మర్రి విష్ణు,సూరపల్లి మోహన్,విడం వెంకటేశం,గంజి వేణు,సింగం భాస్కర్,చిలుకూరి శ్రీనివాస్,కర్నాటి నరేష్ కుమార్,గుర్రం సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో డ్రైనేజీ పైపు కనెక్షన్ ఏర్పాటు చేయాలి

కాసుల నరేష్
ఆలేరు సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎం.జే.పి.టీ.బి.సి.డబ్ల్యు.ఆర్ హాస్టల్ ను సందర్శించి సర్వే నిర్వహించిన ఎస్.ఎఫ్.ఐ బృందం.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ పురుషుల గురుకుల హాస్టల్ లో అనేకమాయిన సమస్యలు ఉన్నాయని ప్రత్యేకంగా హాస్టల్ కు సంభందించిన మరుగుదొడ్ల డ్రైనేజీ పైపు నుండి వ్యర్ధాలు బయటకీ వెళ్ళే విధంగా లేకపోవడంతో 20 రోజులకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ ద్వారా వ్యర్ధాలను బయటకీ పంపివ్వడం జరుగుతుంది. ఒక్కోసారి సెప్టిక్ ట్యాంకు రాకపోవడంతో డ్రైనేజీ నుండి దుర్వాసన వచ్చి విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతున్నారని, అలాగే హాస్టల్ హెల్త్ సుపరిడెంట్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు తెలిపారన్నారన్నారు.విద్యార్థులకు జ్వరం,అనారోగ్యం వస్తే దూరం గా ఉంటూ కనీసం విద్యార్థులను ముట్టుకోకుండా వేరే విద్యార్థులతో వైద్యం చేపిస్తారని ప్రతి చిన్న విషయానికి హాస్పిటల్ కి వెళ్ళండి అని విద్యార్థులతో బెదిరించినట్లు మాట్లాడుతుందని ఆయన అన్నారు.అధికారులు విజిట్ చేసి హెల్త్ సుపరిడేంట్ పై చర్యలు తీసుకోవాలని అలాగే హాస్టల్ కు ప్రహరీ గోడ లేనందున కొందరు విద్యార్థులు రాత్రి వేళలో గోడ దూకి బయటకీ వెళ్తున్నారని వెంటనే హాస్టల్ కు ప్రహరీ గోడ నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్,సభ్యులు చింతకింది మల్లికార్జున్ పాల్గొన్నారు.

# తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



వలిగొండ సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)
మండల పరిధిలోని అరూరు గ్రామంలో బాసాని నరసింహ అనారోగ్యంతో శనివారం మరణించగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహ రెడ్డి, తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్, మండల ఓబీసీసెల్ చిలకమర్రి కనకాచారి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ మాజీ స్కూల్ చైర్మన్ ఆవుల అంజయ్య, మర్రి నాగరాజు, పిట్టల సుధాకర్, వెలిమినేటి సంతోష్, మీసాల మచ్చి, కసిరబోయిన నరసింహ, సుంకి ఆనంద్, బత్తిని వెంకటేష్, సాయిలు, లోతుకుంట రాములు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ సెప్టెంబర్ 21(నిజం న్యూస్)
చేనేత పితామహుడు, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి ఉద్యమకారుడు, మాజీ మంత్రి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ పోరాటానికి నిండు ప్రాణం అర్పించారు. ఆయన జీవితంలో స్వాతంత్ర్యం, సమానత్వం, ప్రజా సంక్షేమం అన్నీ మార్గదర్శక తత్వాలుగా నిలిచాయి. స్వాతంత్ర సమరంలో ఆయన చేసిన పోరాటం వంటిదే, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్ర. ఆయన కేవలం ఉద్యమ నాయకుడే కాదు, ప్రజల హక్కుల కోసం నిరంతరం పాటుపడిన మార్గదర్శి. ఆయన ఉద్యమం వ్యక్తిగత శ్రేయస్సుకోసం కాకుండా, తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, అభివృద్ధి కోసం సాగింది.అలాగే ఆయన చేనేత రంగంలో చేసిన కృషి మరువలేనిది. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఆయన చూపిన దారి, అందించిన సహాయం చిరస్మరణీయం. ఆయన జీవితమే సేవలకే అంకితం. చట్టసభల్లో ఆయన ప్రజా సమస్యల కోసం అనేక మార్గదర్శకమైన చట్టాలు రూపొందించారు. పేదలకు ఆరోగ్య సేవలు, విద్య అందించడంలో ఆయన చూపిన నిబద్ధత, ప్రతిఒక్కరి ఆదర్శంగా నిలవాల్సినది. తెలంగాణ ప్రజల మనస్సుల్లో ఆయన స్థానం అమూల్యమైనది" అని వివరించారు.ఇంతటి మహనీయుడి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని, తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

# ఎన్ జి కళాశాలలో స్వచ్ఛతాహి సేవ




తిరుమలగిరి (సాగర్)సెప్టెంబర్ 21 కాన్స్టెన్సీ ఇంచార్జ్ (నిజం చెప్తాం న్యూస్)
నాగార్జున ప్రభుత్వ కళాశాలలో మై భారత్ లో భాగంగా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమ%శీ% ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పి మద్దిలేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ,మరియు విద్యార్థిని ,విద్యార్థుల చేత స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ చేయించారు. పది కేజీల ప్లాస్టిక్ కవర్స్ తొలగించడం, క్లీన్ అండ్ గ్రీన్ ,బిల్డింగులో శుభ్రపరచడం మొదలైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.పి .మద్ది లేటి మాట్లాడుతూ పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ డా యస్ ఉపేందర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల వలన ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి భూతం వెంటాడుతుందని కొన్ని వందల సంవత్సరాల వరకు శాపంగా మారుతుందని పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం గురించి ప్రజలలో చైతన్యం తీసుకు రావడానికి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కొనసాగిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా పరంగి రవి కుమార్, డా సురేష్ బాబు ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా. ప్రసన్న కుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.నాగరాజు, యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యమ్ వెంకటరెడ్డి,యన్ కోటయ్య , కె శివరాణి, ఏ.మల్లేశం, అనిల్ కుమార్,యమ్ సావిత్రి,తెలుగు శాఖాధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.



కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్
యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక వై.ఎస్.ఆర్ గార్డెన్స్ లోని ఫంక్షన్ హాల్ నందు శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్వాగత వేడుకలను నిర్వహించారు. శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలలో పాల్గొన్న చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ వాగ్దేవి, శ్రీ సాయి కృప మరియు వాత్సల్య విద్యా సంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ తోపాటు కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వ్యవస్థాపకులు అయినటువంటి కృషి ఐటిఐ శ్రీ వాగ్దేవి శ్రీ సాయి కృప వాత్సల్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే కష్టపడే తత్వం ఉండాలని అది మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తుందని అన్నారు. తదనంతరం కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు మంచి స్థాయిలో ఉండాలనే సంకల్పంతో ఉన్నతమైన విద్య అందిస్తున్నామన్నారు. ఇంటర్ స్థాయిలో శ్రీ వాగ్దేవి కళాశాలను ఎంచుకోవాలని,డిగ్రీ స్థాయిలో శ్రీ సాయి కృప డిగ్రీ కళాశాలను, పీజీ స్థాయిలో శ్రీ సాయి కృప పిజి కళాశాలను ఎంచుకోవాలని అన్నారు శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ యాకుబ్ బాబా మాట్లాడుతూ... ఉన్నత విలువను కలిగిన మా అద్యాపక బృందం విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, వారి యొక్క విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మహేందర్, వీరయ్య,నరేందర్ రెడ్డి, శ్రీకాంత్,అనూష, రామాంజనేయులు, రామకృష్ణ,దీపిక,హారిక, రాజు,మోయిన్, మాధవి,రమేష్,శ్యామ్ , నాగమల్లెష్ నాన్ టీచింగ్ స్టాఫ్ సుమలత, అనిత,అంజలి తోపాటు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలలో వైష్ణవి భరత నాట్యం ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ట్రెడిషనల్ ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన క్యాట్ వాక్ ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, కళాశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ మిర్యాలగూడలో 88-ఎం ఎల్ జి ఏ/సి పరిధిలో బూత్ స్థాయి అధికారులతో సమావేశం



మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)
మిర్యాలగూడ ఏ ఆర్ సి కన్వెన్షన్ హాల్లో సబ్ కలెక్టర్ సర్ 88-ఎం ఎల్ జి ఏ/సి పరిధిలోని బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓలు), బూత్ స్థాయి సూపర్వైజర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డోర్ టు డోర్ సర్వే (డీఎస్సీ ) పూర్తిచేయడం, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ప్రాసెసింగ్ వంటి అంశాలపై చర్చించారు.ఈ సమావేశానికి తహశీల్దార్, జిల్లా స్థాయి పథకాల ప్రణాళికాధికారి (డి ఎల్ పి ఓ), బాల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సిడిపిఓ), ఎన్నికల శాఖ (డి టి) అధికారులు, సహాయక స్థాయి అధికారులు (ఏ ఎల్ ఎం టిలు) పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ సర్ ప్రత్యేకంగా డోర్ టు డోర్ సర్వే మరియు హౌస్ టు హౌస్ (హెచ్ టు హెచ్) సర్వేలో ప్రధాన బాధ్యతలను బి ఎల్ ఓ లకు స్పష్టంగా వివరించారు.
సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రతి ఓటరు తమ పేరును ఎన్నికల జాబితాలో నమోదు చేసుకోవడంలో నిర్లక్ష్యం ఉండకూడదు. బూత్ స్థాయి అధికారులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ఎన్నికల పారదర్శకతకు చాలా ముఖ్యమైనది. ఫారం-6,7,8 ప్రాసెసింగ్‌ను వేగంగా పూర్తి చేయాలని నేను బి ఎల్ ఓలకు ఆదేశిస్తున్నాను" అని తెలిపారు.ఆయన బి ఎల్ ఓ లు సర్వే సమయంలో ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు.

# బీజేపీ సభ్యత్వంతో దేశ భవిష్యత్తుకు నాంది గుంటిపల్లి సత్యం



లప్ప నాయక్ తండాలో బీజేపీ సభ్యత్వ నమోదు
యాదగిరిగుట్ట,సెప్టెంబర్21 (నిజంచెపుతాం)
ప్రతి ఒక్క హిందువు బీజేపీ సభ్యత్వాన్ని తీసుకుని దేశ భవిష్యత్తుకు నాంది పలకాలని యాదగిరిగుట్ట మండల బీజేపీ అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం కోరారు.బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర్ కిషన్ నాయక్ తో కలసి సభ్యత్వాలు అందజేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ధీరావత్ మధు నాయక్,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, రాజు, మధు నాయక్, శ్రీధర్ నాయక్,బాలు నాయక్, గణేష్ నాయక్, సుధాకర్ నాయక్, దేవేందర్ నాయక్, రవి నాయక్, మనమ్మ,జ్యోతి,ప్రమీల లాలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# గూడూర్ శివారులో రోడ్డు ప్రమాదం .. గుర్తు తెలియని వ్యక్తి గాయాలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)
19-09-2024 ఉదయం 8 గంటల సమయంలో, గూడూర్ గ్రామ శివారులో రైస్ మిల్లుల దగ్గర, అద్దంకి-నార్కెట్ పల్లి రోడ్డుపై జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని సుమారు 50-55 ఏళ్ల మధ్య వయస్సున్న మగ వ్యక్తి గాయపడ్డాడు. ఈ వ్యక్తి గూడూర్ వైపు నుంచి మిర్యాలగూడ వైపు నడుచుకుంటూ వెళుతుండగా, దామరచర్ల వైపు నుంచి మిర్యాలగూడ వైపు టీఎస్ 05 ఎఫ్ ఎఫ్ 7965 నంబర్ కలిగిన మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న పరంగి మధు బాబు, కొండ్రపోల్ గ్రామానికి చెందిన వ్యక్తి, అతనిని తప్పతొడగడంతో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కావడంతో, వెంటనే అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రి, మిర్యాలగూడకు తరలించారు. అతని మానసిక స్థితి సరిగా లేనట్లుగా అనుమానిస్తున్నారు. గూడూర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ పాక రాజశేఖర్ ఫిర్యాదు ఆధారంగా, మధు బాబు మీద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.గాయపడిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియకపోవడంతో, అతని ఫోటోతో పాటు గుర్తింపు కోసం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.
-ఏ ఎస్ ఐ రాములు నాయక్

# బాలు-ఏఎన్ఆర్ స్మృతిలో సినీ స్వరాభిషేకం



మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)
మిర్యాలగూడ, సెప్టెంబర్ 22: బాలు మరియు అక్కినేని నాగేశ్వర రావు (ఏఎన్ఆర్) స్మృతిలో ప్రత్యేక కార్యక్రమం "సినీ స్వరాభిషేకం" మిర్యాలగూడలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 22, ఆదివారం నాడు మిర్యాలగూడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) భవనంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఏలే సత్యనారాయణ, జే శ్రీనివాస చారి, ఎం. సత్యనారాయణ చారి, కందుకూరి సుదర్శన్, మరియు కే. మురళీధర్ తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ నెలలో అక్కినేని జయంతి మరియు బాలు వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ, అక్కినేని నటించిన సినిమాల్లోని బాలు గారు పాడిన పాటలను గాయని, గాయకులు ఆలపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ హాజరవుతారని, ఆంధ్ర మరియు తెలంగాణ ప్రాంతాల నుండి గాయని గాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7:30 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది.
కళాకారులు మరియు కళాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపవచ్చని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# టైఫాయిడ్ అరికట్టడానికి వ్యాక్సినేషన్ తప్పనిసరి




ఆలేరు సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఏకశిలా ఉన్నత పాఠశాలలో శనివారం నాడు చిన్న పిల్లలు టైఫాయిడ్ వ్యాధి బారినపడకుండా లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సురక్ష వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వీ.ఇందిరా హాజరై మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే ఆహారం, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలనీ తద్వారా విద్యార్థులు టైఫిడ్ భారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు రాగి కర్నాకర్,డా.స్వప్న,శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్ బ్యాట్మింటన్ స్టేట్ టోర్నమెంట్లో గోల్డ్ మెడల్

- విద్యార్థులను అభినందించిన డీఈవో, ఎంఈఓలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నిజం న్యూస్)
మిర్యాలగూడ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన 43వ సబ్ జూనియర్ బాల్ బ్యాట్మింటన్ స్టేట్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ టోర్నమెంట్‌లో మూడు ముఖ్య విద్యార్థులు ఈకంబరేశ్వరి, అలిన, భవ్య శ్రీలు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని ప్రతిభ చూపించారు. అదనంగా, ఈ ముగ్గురు బాలికలు నేషనల్ స్థాయి టోర్నమెంట్ కోసం సెలెక్ట్ అయ్యారు. అక్టోబర్ నెలలో హర్యానా రాష్ట్రంలో జరుగనున్న నేషనల్ టోర్నమెంట్‌లో వారు పాల్గొననున్నారు.మిర్యాలగూడ గర్ల్స్ హై స్కూల్ టీం విజయాన్ని గుర్తిస్తూ, నల్లగొండ జిల్లా డీఈవో బిక్షపతి, మండల ఎంఈఓ బాలాజీ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, పి.డి. ఇందిర, సావిత్రి, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## రైతు భరోసా ఎగ్గొట్టెందుకే ప్రభుత్వ ప్రయత్నం

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 21 నిజం చెపుతాంఎన్నికలముందు కౌలుదారులకు.. రైతులకు ఇద్దరికీ రైతు భరోసా ఇస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటమార్చి కౌలు రైతులకు లేదా భూమి ఓనర్లకు మాత్రమే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం విడ్డురంగ ఉన్నది. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు చెప్పిన ఏ ఒక్క మాటను కూడ అధికారం లోకి వచ్చిన తరువాత అమలు చేయడం లేదని. ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు. కాంగ్రెస్ కు ఓట్లేసి అధికారంమిస్తే ప్రజలనెత్తిన భస్మాసురా హస్తం మోపిందని. అనతి కాలం లోనే ఓట్లేసిన ప్రజలను తీరని అన్యాయానికి గురించేసిందని అన్నారు. త్వరలోనే ప్రజలు. రైతులు అన్ని వర్గాలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న సంస్థ గత ఎన్నికల్లో తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన తీరును... ఖండిస్తున్నాం



కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మాదిగ

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 21 నిజం చెపుతాం

గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు బడా పారిశ్రామిక వేతలకు సినీ ప్రముఖులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గుట్టలు పట్టాలు చేసుకున్న వ్యక్తులకు రైతుబంధు పేరుతో డబ్బులు ఇవ్వడం జరిగింది ఈ విధంగా చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టించినారు. ఆ వ్యక్తులు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మేధావి వర్గంతో సర్వే నిర్వహించి .గుట్టలు కొండలు బడా పారిశ్రామిక వేతలు సినీ ప్రముఖులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గాకుండా నిజంగా ఎవరైతే 10 ఎకరాల లోపు ఉన్నటువంటి రైతులకు రైతు భరోసా వర్తించాలని కోరడం జరిగింది. వారికి ఇచ్చినట్లయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతమై నిజమైనటువంటి పేదలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయాలి అంతేగాని రాజకీయ నాయకులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బడా పారిశ్రామిక నేతలకు సినీ ప్రముఖులకు సేద్యం చేయనటువంటి భూములకు రోడ్లకు గుట్టలకు కొండలకు ఇవ్వడం నేరము అది చాలా తప్పు.గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఒకేసారి రెండు లక్షల రుణమాఫీని అందించినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడం తప్పు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 10 లక్షల ఆరోగ్య బీమా రైతు రుణమాఫీ ఈ విధంగా చెప్పుకుంటూ పోతే గ్యారెంటీలే కాకుండా పాలనపరంగా అనేక స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని ఈ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా హైడ్రా అనే సంస్థను స్థాపించి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉమ్మడి ఆస్తులను కాపాడాలని ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ పార్టీ ఏ రోజు కూడా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేయాలని ఆలోచన చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలంలోనే తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ చేసి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నది .ఈ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసినటువంటి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు టిఆర్ఎస్ నాయకులు అవాక్కులు చేవాక్కులు పేలడం సరికాదు మీరు ఏం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో సంస్థాగత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట వెంకన్న మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు...

## పులగంబండ తండా గ్రామపంచాయతీలో నిర్వహించిన పోషన్ మాసోత్సవాల్లో పాల్గొన్న.ఎం.పీ.ఓ .హరిసింగ్




ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలీ

నేరేడుచర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధుల వ్యాపించుకుండ అరికట్టవచ్చని ఎంపీఓ జి. హరిసింగ్ అన్నారు. శనివారం నేరేడుచర్లమండలంలోని పులగంబండ తండా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. దోమల కారణంగా టైపాయిడ్, మాలేరియా, డెంగ్యూ, చికెన్గూన్యా లాంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని అప్పుడే దోమలను నిర్మూలించవచ్చన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. అనంతరం గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ శ్రీఉ, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఏఎన్ఎం జానమ్మ. అంగన్ వాడీ టీచర్ సైదమ్మ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన ఎం ఈ. ఓ. శత్రు నాయక్



బదిలీపై వెళ్లిన కట్టా మాధవి వెంకటలక్ష్మి లకు ఉపాధ్యాయునిలకు ఘన సన్మానం.

నేరేడుచర్ల 21 / నిజం చెపుతాం న్యూస్ :

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి బదిలీ వెళ్లిన ఉపాధ్యాయులు కట్టా మాధవి, డి. వెంకటలక్ష్మిలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలవాలతో సత్కరించి షీల్డను అందజేశారు. అనంతరం ఎంఈవో చత్రునాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ -ఉద్యోగికి బదిలీలు తప్పవని, వెళ్లిన ప్రతి చోట మన వృత్తి ధర్మం పాటించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల -ప్రధానోపాధ్యాయులు, మామిళ్ల శ్రీనివాస రెడ్డి, ఎంఎస్ ఓ సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల హెడ్మాస్టర్ బట్టు మధు, పాలకనీడు జీహెచ్ఎం ఇంజమూరి కాటయ్య, ఉపాధ్యాయులు చల్లా ప్రకభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడిడ, సైదులు, సంధ్య, స్వాతి, కిరణ్మయి తదితరులు ఉన్నారు.

## అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరపాలి..



నేరేడుచర్ల 21 / నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైన అభ్యంతరాలు, ఫిర్యాదలుఉ వస్తే సమగ్ర విచారణ జరపాలని హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసలు అదేశించారు. శనివారం నేరేడు చర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితా ఫిర్యాదులపై నిర్వహించిన విచారణ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఫిర్యాదులపై కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ జరపాలన్నారు. ఈనెల 26 వరకు విచారణ పూర్తి చేసి తుది జాబితా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాసీల్దార్ సురగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీఓ హరిసింగ్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగిని...




నేరేడుచర్ల 21 / నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ సమక్షంలో వైద్యాధికారి నాగిని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున ఎవరికైన జ్వరం వచ్చి తగ్గకపోతే వెంటనే వైద్యులను సంప్రించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ అలక సరిత, కమీషనర్ అశోక్ రెడ్డి, కైన్సిలర్లు మున్సిపల్ అధికారులు, పీహెచ్సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆర్పీలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆశా వర్కర్స్ డే సందర్భంగా ఆశాలన సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ సరిత



నేరేడుచర్ల 21/ నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల, మున్సిపాలిటీ కార్యాలయంలో ఆశా వర్కర్స్ డే ను శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మంజుల, సీతను మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్పర్సన్ అలక సరిత, కమీషనర్ అశోక్ రెడ్డిలు శాలవాలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. వైద్య వృత్తిలో ఆశాల పాత్ర చాలా కీలకమైనదని, కరోనా సమయంలో దేశం అల్లకల్లోలం అయిన ఆశాలు మాత్రం వారి విధులను ధైర్యం నిర్వహించారన్నారు. అలాంటి వృత్తిలో పని చేస్తున్న ఆశాలను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వైద్యాధికారి నాగిని, సీహెచ్ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నర్సయ్య, పుష్ప, సరిత, సునీత, రేణుక, తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి...



పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మచ్చ నరసింహ తెలిపారు.

నేరేడుచర్ల 21/ నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మండలం గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు నేరేడుచర్ల మండలం పరిషత్ అభివృద్ధి అధికారి సోమసుందర్ రెడ్డి కి మండలం పంచాయతీ అధికారి హరి సింగ్ గారికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మచ్చ నరసింహ మాట్లాడుతూ కార్యదరుల పై పని భారం పెరగటం తో పాటు సొంతంగా డబ్బులు వెచ్చించి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు నిర్వహించినాము . వాటికీ ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని మళ్ళీ పనులు చెయ్యడం వల్ల రోజు రోజుకి ఆర్థిక భారం పెరుగుతుందని. గ్రామ సమస్యలతో తీవ్రమైన మానసిక ఆర్థిక ఒత్తిడిని ఎదురకొంటున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బతుకమ్మ దసరా ఉత్సవాల నిర్వహణ కార్యదర్శులకు పెను భారంగా మారానున్నదని గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులను వెంటనే మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస రావు, నాగేశ్వరావు, హుస్సేన్, రమ, అరుణ శ్రీ. పాల్గొన్నారు.

## దేశ రక్షణ బీజేపీ పార్టీతోనే సాధ్యం



బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 21 నిజం చెపుతాం

బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలోనే ఏ పార్టీకి లేని సభ్యత్వాలు బీజేపీ పార్టీకే ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ చేసిన సేవలను ప్రపంచంలోని ప్రతి నాయకుడు గుర్తించి భారతదేశ పేరును కీర్తి ప్రతిష్టలకు ఎక్కించారని అన్నారు. జిల్లాలో తుంగతుర్తిలో అత్యధిక సభ్యత నమోదు చేయుటకు కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 28న హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న హైదరాబాద్‌కు రానున్నారు. ఈ మేరకు పర్యటన ఖరారైనట్లు రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో 11.50 గంటలకు హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి 12:20కి నల్సార్ యూనివర్సిటీలో జరిగే యూనివర్సిటీ 21వ కాన్వొకేషన్‌కు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోదాడ,సెప్టెంబర్ 21 ( నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం

డాక్టర్ నిరంజన్ డిప్యూటీ డిఎంహెచ్వో



జిల్లా ఉపా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డైరెక్టర్ నిరంజన్ ఆదేశానుసారము కీటక జనిత నివారణ సభ్యులు ఆఫీసర్ సముద్రాల సురేందర్ పర్యవేక్షణ లో కోదాడ పట్టణంలో డివిజన్ పరిధిలోని వైద్య సిబ్బంది చేత స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ డే మరియు దోమ లార్వాన నిర్వహించడానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ పరిసరాల పారిశుద్ధ్య దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంటూ రోగుల భారీ నుండి పడకుండా చూసుకోవాలని కోరారు ప్రస్తుత వర్షాకాలంలో తీవ్రంగా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ పుణ్య బోతకాలు మధురవాపుటేషన్ బికామెర్లు టైఫాయిడ్ పర్వతాల వ్యాధులు అరికట్టడానికి పరిశుభ్రమైన నీరు ఆహారం పారిశుధ్యంతో జబ్బులు నివారణకు సాధ్యమైని ప్రజలు అవగాహన కల్పిస్తూన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్ పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటరమణ హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ గాంధీరాజ్ లింగయ్య సురేష్ కృష్ణమూర్తి ఏతాకుల మధు బాబు ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎంలు కల్పన రజియా కళ్యాణి ఆశా వర్కర్లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం..

- **మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి**
- **కొంతమంది మున్సిపల్ అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు**
- **చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**
- **నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం**




కోదాడ, సెప్టెంబర్ 21( నిజం చెపుతాం)

ఇటీవల కురిసిన భారీ వర్షంతో కోదాడ పట్టణంలో వరద ఉప్పొంగింది. పట్టణంలోనే ప్రతి కాలనీలో వరద తీవ్రత కనిపించి అనేకమంది ఇండ్లలో నీరు చేరి హరిగోశపడ్డారు. ఇద్దరు ప్రాణాలు కోల్పోగా అనేకమంది ఆర్థికంగా నష్టపోయారు. దీనికి కారణం అక్రమ నిర్మాణాలతో పాటు పట్టణంలోనే ప్రధాన డ్రైనేజీ కాల్వ పూర్తిగా చెత్త చెదారంతో పూడి నీరు ప్రవహించడానికి వీలు లేకపోవడంతో వరద నీరు రహదారుల వెంట ఇండ్లలోకి చేరాయని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అలర్ట్ అయిన మున్సిపల్ అధికారులు ప్రధాన డ్రైనేజీ కాలువ పూడికతీయుట పనులు చేపట్టారు. పట్టణంలోనే హుజూనగర్ రహదారి వెంట ఉన్న వివిధ దుకాణాల షాపింగ్ కాంప్లెక్షల ముందుర డ్రైనేజీ పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపదికన చేశారు. కానీ షాపింగ్ కాంప్లెక్స్ లో ముందు ఉన్నటువంటి మెట్లను మాత్రం తొలగించకుండా చూచి చూడనట్లు వదిలేస్తున్నారు. కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మాణం చేపట్టి మెట్లు నిర్మించారు. మరి కొంతమంది డ్రైనేజీ పైన ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మెట్లు నిర్మించారు. కానీ అధికారులు ఈ మెట్లు తొలగించకుండా వదిలేస్తూ ఉండడంతో మెట్లు కింద నిల్వ ఉన్న చెత్త వల్ల డ్రైనేజీ మళ్ళీ ఏర్పడుతుందని అధికారులు తెలిసి కూడా ఇలా చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దుకాణదారులు షాపింగ్ కాంప్లెక్స్ లో యజమానులతో కొంతమంది అధికారులు లాలూచీ పడుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కట్టిన మెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. కోదాడ పట్టణంలో గత అధికారుల పనితీరుతోనే అక్రమ కట్టడాలు ఏర్పాటు అయ్యాయని పట్టణ ప్రజలు అంటున్నారు. కోదాడ పట్టణం మొదట గ్రామపంచాయతీగా ఏర్పడిన తర్వాత కాలక్రమేనా మున్సిపాలిటీగా ఏర్పడింది. నాటి అధికారుల పని పనితీరుతోనే అక్రమ కట్టడాలు నిర్మించారు. అని ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేయాలని కోరుతున్నారు. నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం మున్సిపల్ కమిషనర్ ఏ రమాదేవి గతంలో ప్రజలు అక్రమంగా డ్రైనేజీ నిర్మాణాలపై మెట్లు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం. పట్టణ ప్రజలు ఎవరైనా పర్మిషన్ తీసుకుని నిబంధనలు మేరకు కట్టడాలు నిర్మించుకోవాలి, డ్రైనేజీ వంటి నిర్మాణాలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దు. ఇటీవల పట్నంలో వచ్చిన వరదలకు అక్రమ కట్టడాలు ప్రధాన కారణం.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సైబర్ క్రైమ్, మత్తుపదార్థాల పై అవగాహన



**సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అంకిత సురాన,ఐపిఎస్**

పార్వతీపురం సెప్టెంబరు21 (నిజం చెపుతాం ప్రతినిధి)

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ మరియు మత్తుపదార్ధాల వినియోగం వలన కలిగే అనర్ధాలకోసం కోసం శనివారం పార్వతీపురం పట్టణంలో గల గాయత్రీ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సదస్సుకి పార్వతీపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అంకిత సురాన,ఐపిఎస్ ముఖ్యతిదిగా హాజరయ్యి వారందరికి ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల మరియు మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్ధాలకోసం, రోడ్డు భద్రతా నియమాలు,మైనర్ డ్రైవింగ్ వళ్ళ కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరం అంటే ఏమిటి , సైబర్ నేరాలపై ఉదాహరణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం , ఆన్లైన్లో జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కావున మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని త్వరగా డబ్బు సంపాదించుకోవాలనే అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కానీ ఓటిపి గాని సివివి గాని పాస్వర్డ్ గానీ తెలియజేయకూడదని, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో తమ యొక్క ఫొటోస్ ని పెట్టరాదని అపరిచితుల కు తమ వ్యక్తిగత వివరాలను తెలపరాదని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

అంతేకాకుండా యువత మత్తుపదార్ధాలకు బానిస కాకూడదని వాటివల్ల జీవితం నాశనం అవుతుందని తెలియజేసారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని, గంజాయి వాడకం వళ్ళ మెదడు అదీనంలో వుండదు దానివల్ల నేరాలకు పాల్పడి జీవితం నాశనం అవుతుందని, అలవాట్లుకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు.నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని, తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. అంతేకాకుడా, గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడితే 20 సం.లు వరకు జైలుశిక్ష పడే అవకాశం కూడా ఉందన్నారు. కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని అలాగే మీ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని,స్నేహితులు గాని ఎవరైనా మత్తుపదర్థాలకు బానిస అయినట్టు తెలిసిన లేదా రవాణా,అమ్మకం, వినియోగం గురించి ఎటు వంటి సమాచారం వున్నా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్ లలో గాని లేదా 1972 కు గాని,100కు సమాచారం అందించాలని తెలియజేసారు. అలాగే మహిళల భద్రతకు సంబంధించి కొత్త చట్టాలలో ఎక్కువ ప్రాదాన్యత కల్పించారు అని ,మహిళలకు సంబంధించిన నేరాలకు పాల్పడితే కటిన శిక్షలు వుంటాయి తెలియజేసారు. మైనర్ డ్రైవింగ్ వలన కలిగే నష్టాలు ,ఆక్సిడెంట్ లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా నియమామలు గురించి క్షుణ్ణంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో పార్వతీపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.నారాయణ రావు, కళాశాల ప్రిన్సిపల్ మణికుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్



పార్వతీపురం, సెప్టెంబర్ 21(నిజం చెపుతాం ప్రతినిధి) :

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ శనివారం పరిశీలించారు. విద్యార్థులతో సహా ఆహారాన్ని స్వీకరించారు. విద్యార్థులు అందరితో పంక్తిలో కూర్చుని ప్రార్థన చేసి అనంతరం ఆహారాన్ని స్వీకరించారు. విద్యార్థులు అందరితో మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని ఆయన సూచించారు. ఆహారాన్ని వదిలివేయరాదని, చక్కని ఆరోగ్యానికి ఆహారం సహకరిస్తుందని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారాన్ని ముఖ్యంగా బాలికలు విధిగా తీసుకోవాలని కలెక్టర్ బోధించారు. ఆహార పదార్థాలను వృధా చేయరాదని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను బాగా గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరమని కలెక్టర్ అన్నారు. పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకొని చదవాలని ఆయన చెప్పారు. బాగా చదవడం వలన బంగారు భవిష్యత్తు పొందుతారని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలన్న, ఏఎమ్ఓ వై శంకర్, ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర స్థితిలో విద్యుత్ నియంత్రికలు





ఏలూరు సెప్టెంబర్ 21( నిజం పత్రిక ప్రతినిధి)

దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వడ్డిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పైన, వ్యవసాయ చేపల చెరువుల వద్ద విద్యుత్ సరఫరా చేసే నియం త్రికలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుకు ఇరువైపులా పంట కాలువల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికలు వాలి పోయి ప్రమాదాలను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు, వరదలకు నియంత్రికలు రహదారి అంచులకు తగిలే విధంగా వాలిపోయి ఉండడంతో ఆ ప్రాంతంలో సంచరించే మూగజీవాలకు చెందిన రైతులు, వాహనదారులను భయపడుతున్నాయి. వాలిపోయిన విద్యుత్ నియంత్రియాల స్తంభాలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని రైతాంగం, ప్రజలు కోరుతున్నారు.

## ఇది మన ప్రభుత్వం ఇంటింటా స్టిక్కర్లు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 21) అల్లూరిజిల్లా జి కె వీధి మండలం వంచుల పంచాయితీ, తిములగుంటా గ్రామంలో ఈ రొజు తేన సెక్రటరీ రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమముచేపట్టడం జరిగింది,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం భాగంగా 20, తారీఖు నుండి 6, రోజులురాష్ట్ర వేక్తంగా పంచాయితీల మండల కేంద్రాలలో కూడా కూటమి నాయకులు ప్రజల వద్దకెళ్లి ఇ%శీ% టింటి కి టిక్కర్లు అంటిం చ డం జరిగింది,ప్రభుత్వంఏ ర్పడి 100, రోజులు పూర్తయిన సందర్భంగా,

గౌ,, ముఖ్యమంత్రి వర్యులు శ్రీ, నారా చంద్రబాబు నాయుడు . ఆదేసల మేరకు చేపట్టిన కార్యక్రమంలోఇది మంచి ప్రభుత్వం పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెల్లి వివరించాడం జరిగింది,నాయకులు కార్యకర్తలు, ప్రతిష్టిత్మకంగా తీసుకొని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు సున్నాంగా వివరించడం జరిగింది, కూటమి నాయకులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, పొత్తూరు కొండల రావు గారు. బూత్ ఇంచ్చార్జి, ముర్లా భూపతి, గుండ్ల వంశి, రిమాల నా రాయణరావు, వీఆర్వో , అచ్చిబాబు, అర్టికల్చర్ సింహాచల%శీ%, వెట్నరి, సన్యాసిరావు, వీఆర్వో, వెంకటరావు, సర్వేయర్, ఆదినారాయణ, గ్రామ పెద్దలు, డ్వ క్రా మహిళలు ప్రజలు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎంతో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య భేటీ...






నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య భేటీ అయ్యారు. ఈనెల లో జనసేన పార్టీలో రోశయ్య చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు ఆయన వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. కాగా, 2019లో వైసిపి పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నూరు నుంచి గెలిచిన రోశయ్య 2024లో వైసిపి పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి కూటమి అభ్యర్థి ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇటీవలే వైసీపీ కి రాజీనామా చేశారు.

## స్తంభాలు వాలుతున్నాయి..


**ప్రమాదాలు వెంటాడుతున్నాయి..**



ఏలూరు సెప్టెంబర్ 21 ( నిజం పత్రిక ప్రతినిధి) :

దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం గుడిపాడు నుండి వడ్డిగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో పంట పొలాల్లో, చేపల చెరువుల వద్ద, పలుచోట్ల విద్యుత్ స్తంభాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. ఒకటి కాదు,రెండు కాదు, ఏకంగా పదుల సంఖ్యలో స్తంభాలు వాలిపోయాయి. రైతులు పంటలు వేసేందుకు పంట పొలాలను, చేపల చెరువులను సిద్ధం చేసేందుకునే క్రమంలో . . ఈ క్షణంలో పడిపోతాయో అన్న భయం రైతులను ప్రధాన రహదారిపై పయనించే వాహనదారులను వెంటాడుతోంది. చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉన్న విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వాలిన స్తంభాలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

## రాయన్నపాలెం గ్రామంలో రోడ్లపై మురుగు... తప్పని కష్టాలు



ఏలూరు సెప్టెంబర్ 21( నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామంలో రోడ్లకు ఇరువైపులా నిర్మాణం జరుగకపోవడంతో రోడ్లపై మురుగునీరు ప్రవహించి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు పారెందుకు మార్గం లేకపోవడంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. గ్రామంలోని బొడ్డు వారి గూడెం లో ఇళ్లలోని మురుగనీరు పాడడానికి అవకాశం లేక ములుగు నీరు రోడ్లమీద గానే ప్రవహించడంతో రహదారిపై గోతులు ఏర్పడ్డాయి. కొద్ది రోజుల క్రితం ఇక్కడ డ్రైనేజీ నిర్మాణాలకు గోతులు తవ్వారు. డ్రైనేజీల నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. దీంతో ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో ఆ ప్రాంత నివాసితుల కు ఇబ్బందికరంగా ఉందని చెబుతున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది గానీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి కాలువలనుండి నుండి నీరు పారేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తుంగభద్ర డ్రైనేజీ లో పడి మహిళ మృతి

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం డివిసి కాలనీకి చెందిన మతిస్థిమితం లేని మహిళ శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు తుంగభద్ర డ్రైనేజీలో పడి మృతి చెందింది. భర్త మేకల తిమోతి కథనం ప్రకారం భార్య మేకల సమాధానం(38) గత కొంతకాలంగా మతిస్థిమితం లేదని తెలిపారు. శుక్రవారం రాత్రి నుంచి కనబడకపోవడంతో చుట్టుప్రక్కల విచారించానని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం తుంగభద్ర డ్రైనేజీ కాలువలో మృతదేహం ఉందని స్థానికులు తలుపుగా వెళ్లి తన భార్య సమాధాన%శీ% గా గుర్తించానని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భర్త తిమోతి ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దొప్పలపూడిలో "పోషణ వేడుక "కార్యక్రమం..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం మన్నవ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద పౌష్టికాహార మాసో త్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమ ంలో మన్నవ సెక్టార్ సూపర్వైజర్ శేషమ్మ పాల్గొని పోషక విలువలు కలిగిన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభించి రక్తహీనత తగ్గుతుందని పేర్కొన్నారు.


పోషక ఆహారంలో భాగంగా చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవడంతో పాటు పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. పోషణ వేడుక సందర్భంగా గ్రామ%శీ% లో ర్యాలీ ప్రదర్శన చేసి పౌష్టికాహార మాసొత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. పోషకాహార స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మణి,అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడు నాలుగు సచివాలయాల్లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని 3,4 వార్డు ల సచివాలయాల పరిధిలో శనివారం "ఇది మంచి ప్రభుత్వం "కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ వందరోజుల పరిపాలనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. 100 రోజుల పాలనలో పట్టణ%శీ% లో సంక్షేమ పథకాలు పెన్షన్లు,తదితర అభివృద్ధి పనులను కమిషనర్ రమేష్ బాబు వివరించారు. ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం పాంప్లెట్లను పంపిణీ చేయాలని సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు కూటమి శ్రేణులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం





నిజం న్యూస్ సెప్టెంబర్ 21 (ఎర్రగొండపాలెం ప్రతినిధి)

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం – ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజుల సందర్భంగా ప్రత్యేక గ్రామసభ

యర్రగొండపాలెం పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభను ఉద్దేశించి ప్రశాంగించారు.యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ. యర్రగొండపాలెం నియోజకవర్గంలో రోడ్లకు నరేగా నిధుల ద్వారా 15 కోట్లతో రోడ్లను వేయబోతున్నామని, పట్టణంలోని %బాజ% బాలుర హాస్టల్ కు 3 కోట్ల నిధులు ప్రతిపాదనలు వచ్చాయని, అలాగే దోర్నాల డిగ్రీ కళాశాల, యర్రగొండపాలెం డిగ్రీ కళాశాల అభివృద్ధి, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పలు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ప్రభుత్వం ద్వారా ఈ 100రోజులలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఉద్యోగి ప్రజలకు వివరించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్. ఎనుముల నాగేశ్వరరావు ఎర్రగొండపాలెం జనసేన మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయుడు. డి .ఎల్ .డి .ఓ .సాయికుమార్ , పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి . ఎర్రగొండపాలెం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడ చిన్న వీరయ్య. టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర రైతు సంఘ నాయకులు కాకర్ల కోటయ్య . పుల్ల చెరువు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శనగ నారాయణరెడ్డి. సీనియర్ నాయకులు బోగోలు సుబ్బారెడ్డి . ఎర్రగొండపాలెం మాజీ జెడ్పిటిసి మంత్రు నాయక్ .రాష్ట్ర గిరిజన అధికార ప్రతినిధి చెవుల అంజయ్య . ఏగినాటి శ్రీను. పెదగుడిపపాడు ఎంపిటిసి వెంగల్ రెడ్డి .వెంకటాద్రిపాలెం సర్పంచి బోడ శ్రీశైలం పతి నాయుడు . నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు ముత్తులూరి మల్లికార్జున చారి . శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి టెంపుల్ మాజీ చైర్మన్ గొల్ల సుబ్బారావు. సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు. కార్యకర్తలు నాయకులు ప్రజలు అన్ని శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## అక్రమాలకు అడ్డాగా వైపాలెం రిజిస్టర్ కార్యాలయం





Government of Andhra Pradesh
Registration and Stamps Department
STATEMENT OF ENCUMBRANCE ON PROPERTY
For Information Only.

నిజం న్యూస్ సెప్టెంబర్ 21 (ఎర్రగొండపాలెం ప్రతినిధి

ప్రకాశం జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మాజీ మంత్రి సిఫారస్ చేసిన ప్రస్తుత సబ్ రిజిస్టర్ కి మళ్ళీ పోస్టింగ్ . గతంలో 10 లక్షలు మాజీ మంత్రికి ఇచ్చి పోస్టింగ్ తెచ్చుకున్న సబ్ రిజిస్టర్ . అన్నీ సరిగ్గా ఉన్న కొర్రీలతో ప్రజల వద్ద భారీ వసూలు. లక్షలు పుచ్చుకొని డిప్యూటేషన్ క్యాన్సిల్ కాకుండా మళ్లీ పోస్ట తెచ్చుకుంటున్న వైపాలెం సబ్ రిజిస్టర్ . గతంలో తప్పుడు సర్వే నెంబర్ వేసి పది లక్షలు తీసుకుని కోట్లు విలువైన స్థలం రిజిస్టర్ చేసిన ప్రస్తుత .ఎస్.ఆర్.ఓ. వైసిపి కదం బస్తాల్లో ఎర్రగొండపాలెం సబ్ రిజిస్టర్ కార్యాలయం . ప్రైవేట్ వ్యక్తుల ను నియమించుకొని అడ్డగోలుగా రోజుకు లక్షల్లో సంపాదన. ఎకరాకు 5000. ప్లాట్ కు 5000. చెవులు పిండి వసూలు చేస్తున్న ఎస్ .ఆర్ .ఓ . ప్రభుత్వ కార్యాలయం భూమి రిజిస్టర్ చేసి పది లక్షలు మెక్కేసిన సబ్ రిజిస్టర్

ఎర్రగొండపాలెం లోని ప్రభుత్వ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. కాసులు ఇస్తే ఏ పనైనా అడ్డగోలుగా చేయడం.ఇక్కడ పరి పాటుగా మారింది. ఎర్రగొండపాలెం చెందిన వ్యాపారస్తులను మోసగించి ఇక్కడ పని చేస్తున్న సబ్ రిజిస్టర్ సర్వే నెంబర్ 557 / 3 పేరుతో సర్వే నెంబర్ సృష్టించి రిజిస్టర్ చేశారు. ఇందుకుగాను 10 లక్షల రూపాయలు మామూలు పుచ్చుకొని 2021లో రిజిస్టర్ చేశారు. ఈ భూమిలో హై స్కూల్, జూనియర్ కాలేజీ వున్నాయి. మీ భూమి నందు గాని, అడంగల్ నందు గాని ఎటువంటి ఆధారాలు కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని ప్లాట్ల కింద చేయడం ఆమె అవినీతికి అదుపు లేకుండా పోయింది. మీ భూమిలో కనిపించని వన్ బి అడంగల్ ఎటువంటి ఆధారాలు లేవు

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు



ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లా( రామ చంద్రపురం) సెప్టెంబర్2 0 ..నిజం న్యూస్...

రామచంద్రపురం పట్టణం లోని మోడరన్ జి. ఆర్. సి. జూనియర్ కాలేజీ విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు మోడరర్ విద్యాసంస్థల అధినేత లయన్ జి. వి. రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరాటే అండర్ -19 విభాగంలో ఎం. అక్షయ్, టి.రాకేష్, టి. లోకేష్ ఎంపికయ్యారని, అలాగే బాస్కెట్ బాల్ అండర్ -19 విభాగంలో హసేన్,ఎ.అనూష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.వీరికి ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్,వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్,కరాటే కోచ్ బి. కె.రత్నం, పి. ఈ. టి. విజయ్ అభినందనలు తెలిపారు.

## ప్రమాదవశత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్న మహిళ ను పరామర్శించిన టిడిపి నేతలు



నిజం న్యూస్ గూడెం కొత్తవీధి, (సెప్టెంబర్ 21): అల్లూరి సీతారామ రాజు జిల్లా

జి.కె.వీధి మండలంలో మారు ముల పంచాయితీ లో గల గొల్లపల్లి గ్రామానికి చెందిన చిలకల పెద్దమ్మిని పాడేరు జిల్లా ఆసుపత్రి లో పరామర్శించడం జరిగింది. ఈమె గత మంగళవారం నాడు పశువుల కాపుకు వెళ్లి ప్రమాదవశత్తు కొండ పైనుండి కాలు జారీపడి కాలు విరిగి ఆసుపత్రి పాలు అయ్యారు. ఈమె పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిసి శుక్రవారం రాత్రి టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు, క్లస్టర్ ఇంచార్జి గంటా నళిని కృష్ణ, జి. కె. వీధి - 2 ఎం పి టి సి సభ్యులు పసుపులేటి నాగమణి ఈమెను పరామర్శించి ఆమె యొక్క యోగక్షేమలను అడిగి తేలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఆమెకు బ్లెడ్ కొరత ఉందని, బ్లెడ్ ఎక్కించక ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు చెప్పినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ఎటువంటి అవసరం ఉన్న తమకు తెలపాలని వారి కుటుంబ సభ్యులకు చెప్పి, వారికి మనోధైర్యాన్ని తెలిపారు.

## కేజీ హెచ్ లో చికిత్స పొందుతున్న చట్రపల్లి బాధితులకు మనోధైర్యం, ఆర్థిక సహాయం

- జీకే వీధి మండల పిఆర్టియు నాయకులు
- మెరుగైన వైద్యం అందించాలని అక్కడ వైద్యులకు విన్నపం



నిజం న్యూస్ గూడెం కొత్తవిధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 21)

జీకే వీధి మండలం చట్రపల్లి లో వరదల కారణంగా గాయపడిన సదరు గ్రామస్తులను కేజీహెచ్ వైజాగ్ నందు జీకే వీధి మండల పిఆర్టియు నాయకులు పరామర్శించడంఈ రోజు జరిగినది ఇందులో భాగంగా తాము సేకరించిన విరాళాలు మొత్తం 27,700/లను బాధితులకు అందజేయడం జరిగినది ఇందులో జివిఎంసి హై స్కూల్ కప్పరాడ వారు 7700 రూపాయలను అందజేయడం జరిగింది వారిని పర్యవేక్షిస్తున్న డాక్టర్ హేమ దుర్గారావు డాక్టర్ మోహన్ కృష్ణా తేజ కలిసి మరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగినది అక్కడే వైద్యం పొందుతున్న కొయ్యూరు మండలం వై ఎన్ పాకల పాఠశాల విద్యార్థిని మాదాల కళ్యాణిని మరియు జీకే వీధి ఎంపియుపి పాఠశాల విద్యార్థి కుర్ర అభి నీ పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగినదిఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు యు వి గిరి మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు పి ఆర్ టి యు స్టేట్ కౌన్సిలర్ యం దామోదరరావు జీకే వీధి మండల గౌరవ అధ్యక్షుడు గబులాంగి వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి కిలో వసంత్ కుమార్, జిల్లా పిఆర్టియు మీడియా ఇన్చార్జ్ శరభ కుమార్, భగత్ రాం, చిలుకు పాల్గొనడం జరిగినది

## పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఊరుకోం : అనంతపురం ఎమ్మెల్యే




నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 21 :

అనంతపురం వైసిపి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కి అనంతపురం టిడిపి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ వార్నింగ్.41 డివిజన్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కి హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు.ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో చేసిన కార్యక్రమాల్ని వివరించిన ఎమ్మెల్యే.వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేయలేనిది వంద రోజుల్లోనే చేసి చూపించాంఅని అన్నారు.తిరుమల లడ్డూ తయారీ పశువుల కొవ్వు తో చేసిన ఆయిల్ ని వాడారు అని ఆరోపించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారు.. దీనికి జగన్ శిక్ష అనుభవిస్తారు అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.మద్యం 99 రూపాయలకే ఇస్తున్నామని అనంత కామెంట్ చేస్తున్నారు.మీ హయాంలో మద్యపాన నిషేధమని.. వేల కోట్లు గడించారు.నాసిరకం మద్యంతో వేలాదిమంది ఆరోగ్యాన్ని దెబ్బతీశారు.వందలాది మంది చావులకు కారణమయ్యారు.ఇక నుంచి అయినా మాట్లాడేటప్పుడు జాగ్రత్త,లేకుంటే ముందు ముందు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## బాధ్యతలు తీసుకున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నూతన డీఐజీ



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 21:

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అనంతపురం జిల్లా డీఐజీగా పి. విజయలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడే పనిచేస్తున్న డీఐజీ మాధవి ఏలూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో కి విజయనగరం జిల్లాలో పనిచేస్తున్న డీఐజీని అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. అందులో భాగంగా నూతన డీఐజీ జిల్లా కలెక్టర్ ను కలిసి బాధ్యతలు స్వీకరించారు.

## చామగెడ్డ తాత్కాలిక బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 21)

గూడెం కొత్త వీధి మండలంలో వంచుల పంచాయితీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా బ్రిడ్జి మొత్తం ఒక్కసారిగా కుప్పకూలిపోవడం రాకపోకలు నిత్యవసర సరుకులు అత్యవసర పరిస్థితుల ఆటంకలు ఏర్పడడం అటుగా ఉన్న గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందికర పరిస్తితి ఎదుర్కొన్నారు అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్త బ్రిడ్జి కట్టే వరకు రాకపోకలకు అంతరాయం కలగకుండా బ్రిడ్జిని తాత్కంగా అధికారులు పైపులు దింపి నిర్మాణం పనులు చేస్తున్నారు

## అల్లూరి జిల్లా తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని వివరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం



కార్యవర్గ సభ్యులు,భారతీయ ఆదివాసుల సమాఖ్య,ఆంధ్రప్రదేశ్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 21)

విశాఖపట్నం నగరానికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గవర్నర్ శ్రీ.ఎస్.అబ్దుల్ నజీర్ కలిసి అల్లూరి సీతా రామరాజు జిల్లా ఇటీవల తుఫాను కారణంగా గిరిజన ప్రాంతంలో జరిగిన నష్టం గురించి వివరించి అనేక గిరిజన సమస్యలను వారికి తెలిపి పరిష్కరించవలసిందిగా కోరాను. అల్లూరి సీతా రామరాజు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు గిరిజనుల జీవితాలను అతలాకుతలం చేసింది. చింతపల్లి, గూడెం కొత్త వీధి, కొయ్యూరు, ముంచింగిపుట్, పెదబయలు మండలాల్లో కాల్వలు పొంగిపొర్లాయి. పంటలు నీట మునిగాయి. గూడెం కొత్త వీధి మండలం, గాలికొండ పంచాయతీ, చట్రాపల్లి గ్రామంలో కొండచరియలు విరిగిపడి ఓ మహిళ మృతి చెందగా, ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ తుఫాను కారణంగా అనేక కాల్వలు పొంగిపొర్లాయి. పంటలు నీట మునిగాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. నీటి ప్రవాహానికి కల్వర్టులు, వంతెనలు కొట్టుకుపోయి భారీ నష్టం వాటిల్లింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన ప్రాంతంలోని ఈ క్రింది సమస్యలను ఆయనకు తెలిపాను

1. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

2. తుపాను కారణంగా వ్యవసాయ పంటలు నష్టపోయిన వారికి సబ్సిడీ పై విత్తనాలు, సేంద్రీయ ఎరువులు మరియు పాడి పశువులను అందించాలని కోరాను.

3. గిరిజన ప్రాంతంలో రోడ్డు సౌకర్యాలు సరిగా లేక నేడు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను డోలీపై ఆసుపత్రులకు తీసుకువస్తున్నారు. రోడ్లు మరియు కాలువలపై వంతెనలు నిర్మించవచ్చు. 4. విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలు చాలా ఉన్నాయని, వాటన్నింటికీ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరాను. 5. విద్య, వ్యవసాయం, రక్షిత మంచినీటి సౌకర్యాలు, చెక్ డ్యాంలను మెరుగుపరచాలని, రహదారి, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు రహదారులు, బస్సు సౌకర్యం కల్పించాలని కోరాను.

6.గిరిజన ప్రాంతంలో స్థానిక గిరిజనులకు ఉద్యోగ కల్పనలో 100% రిజర్వేషన్లు కల్పిస్తూ ఎటువంటి లోపాలు లేనటువంటి పటిష్టమైన చట్టం చేయాలని కోరాను.

రాష్ట్ర గవర్నర్ నేను తెలిపిన సమస్యలు అన్నింటినీ విని రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజలను అన్ని విధాలుగా ఆదుకొంటుందని గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.శ్రీమతి.రామలక్ష్మి గడుతూరికార్యవర్గ సభ్యులు,భారతీయ ఆదివాసుల సమాఖ్య,ఆంధ్రప్రదేశ్

## పేదోడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం




పార్వతీపురం, సెప్టెంబర్ 21(నిజం చెపుతాం ప్రతినిధి) : పేదోడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని శాసన సభ్యులు బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తో కలిసి శాసన సభ్యులు విజయచంద్ర పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 6 పథకాల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్న క్యాంటీన్ లను రాష్ట్ర వ్యాప్తంగా పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు. విలువలతో కూడిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కెసిఆర్ నగర్ లో ప్రత్యేక గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 21, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయాలని స్థానిక కెసిఆర్ నగర్ వాసులు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూముల సముదాయము నందు సుమారు వెయ్యి కుటుంబాల వరకు నివసిస్తున్నామని, ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయితీ సిబ్బంధితో పారిశుద్ధ్య పనులు నిర్వాహన చేయు చున్నారని, అంగన్వాడీ కేంద్రాన్ని కూడా తాత్కాలికంగా ఏర్పాటు చేసారని, శాశ్వత అంగన్‌వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అంగన్ వాడీ టీచర్ ని కూడా నియమించాలని, గ్రామ పంచాయితీ ఏర్పాటు అయ్యంత వరకు కెసిఆర్ నగర్‌లో ప్రత్యేక అధికారిని నియమించాలని, ఈ విధంగా చేయటం వలన కెసిఆర్ నగర్ లో స్థానికంగా వున్నటు వంటి కొంత మందికి ఉపాధి దొరుకు తుంధని అన్నారు.మా కాలనీ వాసుల సమశ్యలను ఏ అధికారికి చెప్పాలో అర్ధంకావట్లేదని అన్నారు.


తేది:
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి
ఆర్యా
విషయము:- తంగళ్ళపల్లి మండలము - కె.సి.ఆర్.నగర్ (డబుల్ బెడ్ రూం ఇండ్లు) ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయుట గురించి వినతి మరియు విన్నపము.
ఇట్లు
మీ విధేయులు
కె.సి.ఆర్.నగర్ డబుల్‌బెడ్ రూం ఇండ్ల సముదాయం

## వేములవాడ మున్సిపల్ అత్యవసర సమావేశం




వేములవాడ, సెప్టెంబర్ 21(నిజం చెపుతాం) వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు అధ్యక్షతన శనివారం మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు సమావేశంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గారు మాట్లాడుతూ వచ్చే నెలలో తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ ఉన్నందున ఈరోజు మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని సమావేశంలో భాగంగా దాదాపు 28 లక్షల రూపాయల నిధులతో మూల వాగులో విలీన గ్రామాల్లో పట్టణం లోని అన్ని వార్డులలో మున్సిపల్ పాలకవర్గం తరఫున చేయవలసిన ఏర్పాట్లు ఎలోజిన్ లైటింగ్ మరియు ఇతర సదుపాయాల గురించి గౌరవ పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులతో చర్చించి అత్యవసర సమావేశంలో పొందుపరిచిన ఎజెండాను ఆమోదం చేయడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ గారు తెలియజేశారు.ఈ సందర్భంగా వార్డులలో విలీన గ్రామాల్లో బతుకమ్మ ఆడే ప్రదేశాలలో చెత్తాచెదారం తొలగించి లైటింగ్ ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బంది లేకుండా చూస్తామని అలాగే మూల వాగులో అత్యంత ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ రెడ్డి గారు,గౌరవ పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు,ఏ ఈ నరసింహస్వామి గారు,టీపీవో ఆన్సర్ గారు, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ గారు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ నియమాలు పై అవగాహన ఉండాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల, సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)విద్యార్థిని,విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమలపై, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ ని నిర్వహించారు. శనివారం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేజ్ -2 అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా హాజరై ట్రాఫిక్ రూల్స్,సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, వాహనాల చట్టాలు,రోడ్ భద్రత నియమాల ఆవాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూవిద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వాహనాల చట్టాలపై, ట్రాఫిక్ నియమలపై, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కలిగి ఉండలానే ఉద్దేశ్యంతో గత సంవత్సరం జిల్లాలో అని పాటశాలల్లో, కళాశాలలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేరుతో అవగాహన కల్పించమని,రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ పేజ్ -2 పేరుతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, వాహనాల చట్టాలు,రోడ్ భద్రత నియమాలపై అవగాహన కలిగి





ఉంటే రానున్న రోజుల్లో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ ఉంటాయని,ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అదే విదంగా విద్యార్థులు రోడ్డుపై జరిగే ప్రమాదాలను తల్లి దండ్రులకి, ప్రజలకు తెలియచేసి వారిలో చైతన్యపర్చి ప్రతి వ్యక్తి రోడ్డు పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించే విదంగా మరియు నియమ నిబంధనలు పాటించే విదంగా తయారుచేయాలన్నారు.ఎస్పీ గారి వెంట టౌన్ సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఎన్జీవో ఒర్గూ, పాటశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టి బొమ్మ ధహనం చేసిన ఎబివిపి నాయకులు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా నేతన్న చౌక్ వద్ద ఎబివిపి నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసారు. సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ,ఒకటే రోజు జిల్లాలో నాలుగు సంఘటనలు జిల్లాకు దిక్కు దివాణా లేని పరిస్థితి ఇందిరమ్మ రాజ్యం అంటే విద్యార్థుల బతుకులు ఆగం చేయడమేనా సీఎం రేవంత్ రెడ్డి గారు, జిల్లాలో ఇన్ని తరచు ఘటనలు జరుగుతున్న ఎందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ఎందుకు స్పందించడం లేదు, రాష్ట్ర ప్రభుత్వ పట్టింపు లేని విధానాల ద్వారా ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, జిల్లా లోని పలు గురుకుల హాస్టల్స్ విద్యా సంస్థల్లోని సమస్యలు అనేకం భయంతో బయటకు చెప్పుకో లేక పోతుతున్నారని, గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం, ఇంగ్లీష్ అధ్యాపకులు విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు, కొంత కాలంగా ఫోన్లలో అసభ్య కరమైన సందేశాలు పంపిస్తూ వారిని వేదిస్తున్నారని, ఇల్లంతకుంట గాలిపెల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో రోహిత్ అనే విద్యార్థి పాము కాటు కు గురైయ్యాడు.వీర్నపల్లి మండల కేంద్రములో కేజీబీవీ లో విద్యార్థులను టార్చర్ పెడుతుండడంతో విద్యార్థిని బిల్డింగ్ పైన దుంకడం జరిగింది. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గురుకులంలో 5 రోజుల క్రితం ఎలుకలు కుట్టడం తో 20 మంది విద్యార్థులకు గాయాలు కావడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే జిల్లాలో దాదాపు అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో ఏదో ఒక సమస్యలు, ఇబ్బందులతో విద్యార్థులు బాధ పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను బయటకి చెప్ప కుండా కొంత మంది అధికారులు భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని, అక్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బిల్లులు రాలేదని మధ్యాహ్న భోజనం లేక పిల్లలను పస్తులుంచారు, ఆకలికి ఏడిస్తే గానీ ఇంటికి పంపని పరిస్తితి,నెల రోజుల్లోనే ఇన్ని ఘటనలు జరుగుతున్న జిల్లా ఇన్చార్జి, ప్రభుత్వ విప్ కనీసం నోరు మెదపక పోవడం వెనుక కారణం ఏంటి అని ప్రశించారు. సమస్యలు చెప్పినా కూడా అధికారులకు పట్టింపు లేదని,విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఉపాధ్యాయులు, అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలి.విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ, వేధిస్తున్న ఉపాధ్యాయుల పైన వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి. ప్రభుత్వ హాస్టళ్లలో పాము కాటుకు గురైన విద్యార్థి, ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన విద్యార్థులు, ఎలుకల వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులకు, వేధింపులతో బిల్డింగ్ పై నుండి దూకిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించి, వీటి పైన విచారణ జరిపి మళ్ళీ పునరావృతం అవ్వకుండా చూడాలి కనీస మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు రక్షణ కల్పించాలి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది



లేకుండా విద్యను అందించాలని, మెస్ బిల్లులను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని ఎబివిపి డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సందర్బంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ తో పాటు జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు, విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, టౌన్ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్, రుద్రవేణి ధనుష్, శివ, మధు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మేలుకొలుపు యాత్రకు అపూర్వ స్పందన డాక్టర్ పిడమర్తి రవి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా వనపర్తి పట్టణానికి విచ్చేసిన డాక్టర్ పిడమర్తి రవి బృందానికి స్వాగతం పలికిన వనపర్తి జిల్లా మాదిగ మేధావులు మాదిగ నాయకులు మాదిగ కళాకారులు పిడమర్తి రవి గారికి స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. తదనంతరం పిడమర్తి రవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలలు సమర్పించి మాదిగల ఐక్యత చాటి చెబుతూ సాధించిన ఏ బి సి డి ల వర్గీకరణలో దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా రిజర్వేషన్ కూడా ఉమ్మడి జిల్లాల పరంగా రిజర్వేషన్లు అమలు చేయాలని వారు కోరారు. అదేవిధంగా మాదిగల సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిల తరఫున మాదిగల పోరాటంలో భాగమై చేస్తున్నటువంటి నాయకుడు పిడమర్తి రవి కి ఎమ్మెల్సీ ప్రకటించాలని లేదా క్యాబినెట్ హెూదా కలిగే మంచి పదవిని ఇచ్చి మాదిగలను గౌరవించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, కోళ్ల వెంకటేష్, డాక్టర్ దప్పు స్వామి, పానుగంటి విజయ మోహన్, ఎన్ గోపాల్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్ , బంకల రవి , నాగరాజు, వడ్డేమాన్ రవి,గోర్ల అనిల్ , గద్వాల సురేష్ , ప్రకాష్, ధర్మేష్ , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 వనపర్తి ప్రజల గొంతుక గా ఉన్న మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులతోపాటు కాంగ్రెస్, బి,ఆర్,ఎస్ తెలుగుదేశం, సిపిఐ, బి.ఎస్పి, మరియూ బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వనపర్తి లో ప్రతిపక్ష పాత్ర లేకుండా ఉన్న సమయంలో అన్ని పార్టీల నుండి ధైర్యస్థలను కూడగట్టుకుని అవినీతి,అక్రమార్కులపై పలు సాక్షాలతో బయటపెడుతూ ప్రజల అవసరాలను గుర్తు చేస్తూ వనపర్తి జిల్లా ప్రజలకు ఒకడు ఉన్నాడని గుర్తు చేస్తూ ఎక్కడా పట్టు విడవకుండా ప్రజలకు మేలు చేస్తున్న సతీష్ యాదవ్ జన్మదినాన్ని జరపడం ఆయనకు ఒక నూలుపోవు ఇచ్చినట్లు భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కౌన్సిలర్ బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు,సిపిఐ నాయకులు గోపాలకృష్ణ,రమేష్,తెలుగుదేశం నాయకులు కొత్త గొల్ల



శంకర్, బిఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య,బొడ్డుపల్లి సతీష్,శివ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు చందు యాదవ్, అశోక్, సాయి, నాయకులు బల్మూరి భాస్కర్, మరియు సతీష్ యాదవ్ స్నేహితులు పాల్గొన్నారు.

## పెబ్బేరు లో ఏటీఎం చోరి




(నిజం న్యూస్) పెబ్బేరు మండలం సెప్టెంబర్ 21 మున్సిపాలిటీలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్బిఐ ఏటీఎంలో 15 లక్షలు దొంగతనం జరిగింది,వివరాలలోకి వెళితే నిన్న రాత్రి దొంగలు గ్యాస్ కట్టర్ తో ఏటీఎం ను కట్ చేసి దాంట్లో ఉన్న 1500000 రూపాయలు ఎత్తుకెళ్లారు దొంగలు ఏటీఎం లో ఉన్న సీసీ కెమెరాలకు బ్లాక్ స్ప్రే కొట్టి సీసీ పుటేజి బాక్స్ ను కూడా ఎత్తుకెళ్లారు, సంఘటన స్థలానికి ఏ ఎస్ పి టి,రాందాస్ డి.ఎస్.పి వెంకటేశ్వరరావు మరియు క్లుస్ టీమ్స్ సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారుపెబ్బేరు లో ఏటీఎం చోరిమున్సిపాలిటీలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్బిఐ ఏటీఎంలో 15 లక్షలు దొంగతనం జరిగింది,వివరాలలోకి వెళితే నిన్న రాత్రి దొంగలు గ్యాస్ కట్టర్ తో ఏటీఎం ను కట్ చేసి దాంట్లో ఉన్న 1500000 రూపాయలు ఎత్తుకెళ్లారు దొంగలు ఏటీఎం లో ఉన్న సీసీ కెమెరాలకు బ్లాక్ స్ప్రే కొట్టి సీసీ పుటేజి బాక్స్ ను కూడా ఎత్తుకెళ్లారు, సంఘటన స్థలానికి ఏ ఎస్ పి టి,రాందాస్ డి.ఎస్.పి వెంకటేశ్వరరావు మరియు క్లుస్ టీమ్స్ సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు

## మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



(నిజం న్యూస్) వనపర్తి మండలం సెప్టెంబర్ 21 వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం తాండ 11వ వార్డు లో మరణించిన సబావత్ కిష్ట్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో నాగవరం తాండ11వ వార్డుకు చెందిన సబావత్ కిష్ట్య గత కొన్ని రోజులుగా అనారోగ్యం బాగు లేక మరణించడం జరిగింది 11వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ స్థానిక కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కార్యక్రమములో రమేష్ నాయక్, రాజు నాయక్, సురేష్ నాయక్, రాజేష్ నాయక్, వాలి నాయక్, సురేందర్ అందరు కలిసి మరణించిన సబావత్ కిష్ట్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

## కల్వకుర్తి లో పెండింగులో ఉన్న పాల బిల్లులు తక్షణమే చెల్లించాలంటూ పాడి రైతులు ధర్నా




కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 21 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని జాతీయ రహదారి పై పాడి రైతులు రోడ్డుపై బైఠాయించి, పాల రైతులు రాస్తారోకో నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు తక్షణమే ఇవ్వాలంటూ నిరసన తెలిపారు.తెలంగాణ పాల రైతుల సంఘం నాయకుడు మన కోసం కిషోర్ రోడ్డు పై పడుకుని నిరసన వ్యక్తం తెలిపారు.రైతులు మాట్లాడుతూ విజయ డైరీ యాజమాన్యం పాడి రైతులకు బిల్లులు పెండింగ్ లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, పాడియావుల పోషణ తో పాటు కుటుంబ పోషణ భారమైంది అన్నారు. విజయ డైరీ యాజమాన్యం ఇప్పటికైనా పెండింగ్ వున్నా పాల బిల్లులలు తక్షణమే ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. మన ప్రాంతీయైన ప్రాంత వాసుడైన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ పెండింగ్ లో ఉన్న పాల బిల్లును ఇప్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లకు యాజమాన్యం దిగిరాకపోతే డిమాండ్ల సాధనకై ఆమరణ నిరాహార దీక్షకు కూడా దిగుతామని రైతులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పాల రైతుల



రాష్ట్ర నాయకుడు మన కోసం కిషోర్, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, కాజా పాషా, మల్లేష్, మహేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, కృష్ణయ్య, తో పాటు అనేక మంది రైతు నాయకులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిగారు మాట్లాడుతూనిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు.%శ1రి% స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు. 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత కూడా శాసనసభ్యుడిగా నుంచి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. 1969, 2009-12 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్నాడు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు. అని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాలలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 21 నిజం న్యూస్ మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశాన్ని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగలోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరినీ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చినటువంటి ఇంటిపనిని తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పూర్తి చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగీలాల్,వెంకటేశ్వరరావు ,సందీప్,కవిత,ఆది లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైతు ధర్నాలో... పాల్గొన్న కౌశిక హరి



రామగుండం సెప్టెంబర్ 21,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని,రాష్ట్రంలో ఉన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ...బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన కు దిగారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ%శీ%,పాలకుర్తి మండల పరిషత్తు కార్యాలయం ఎదుట, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బయట ఇంచారు.అధికార పార్టీ 420 హామీలతో... అధికారంలోనికి వచ్చి, రైతులను ఇబ్బందులకు గురి చేసిందని,నినాదాలు చేశారు.రైతులకు మాయమాటలు చెప్పి, రైతు రుణమాఫీ ఇవ్వకపోగా..రైతుబంధు కూడా ఇవ్వడం లేదని,బీ ఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆందోళన కార్యక్రమాన్ని చదరగొట్టేందుకు పోలీసులు సర్వవిదా ల,ప్రయత్నాలు చేశారు.అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వెంటనే ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. రైతులకు రుణమాఫీ రైతుబంధు ఇవ్వకపోగా... మోసపూరిత హామీలను ఇచ్చి ప్రభుత్వంలోనికి వచ్చిన కాంగ్రెస్ ని,రైతుల బాధలు తీర్చేదాక టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...ర్యాలీలు నిరసనలు ఇలాగే కొనసాగుతాయని పార్టీ నాయకులు తెలియజేశారు.

## సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారిగా.. కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల నుండి వాటాను ప్రకటించిన ప్రభుత్వం



రామగుండం సెప్టెంబర్ 21,నిజం న్యూస్. సింగరేణి చరిత్ర లో మొదటి సారి,కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల్లో నుండి5,000 రూపాయలు,వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి ఒప్పించినందుకు గాను వారిని మర్యాద పూర్వకంగా కలిసి, ధన్యవాదములు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్. గత నెల గోదావరిఖని మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా ఓసి-5 లో జరిగిన సమావేశం లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు మరియు సింగరేణి లాభాల వాటా లో కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఇవ్వాలని జనక్ ప్రసాద్ వారి దృష్టి కి తీసుకెళ్లగా..అదే సభ లో వారు దాని గురించి సానుకూలంగా స్పందించి యాజమాన్యం మరియు ప్రభుత్వము తో మాట్లాడి లాభాల వాటా లో కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఇచ్చేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రకటించే లాభాల వాటా లో కాంట్రాక్ట్ కార్మికులకు5,000 రూపాయలు ఇవ్వాలని యాజమాన్యంతో మాట్లాడి, ఒప్పించినదుకు గాను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపిన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి,సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్.

## బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు



రామగుండం సెప్టెంబర్ 21, నిజం న్యూస్. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలు చూడలేక కనీస అవగాహన లేఖ మాట్లాడడం సరికాదు రైతులకు రుణమాఫీ జరుగుతే కాలేదని ఎం ఆర్ ఓ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న నాయకునికి కనీస అవగాహన లేదు. నాయకునిగా చెప్పుకోవడానికి సిగ్గుచేటు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిటి బాలరాజు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు,రాజ్ ఠాగూర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం లోకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను చూడలేక,కనీస అవగాహన లేని నాయకుడు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజికి భారతరత్న ఇవ్వాలి

- గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్.
- నిఖార్సయిన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ.
- శంతన్ రామరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఉద్యమ నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21, (నిజం న్యూస్)నిఖార్సయిన తెలంగాణవాది కొండా లక్ష్మణ్ బాపూజికి భారతరత్న ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ. వర్ధంతి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిదులుగా శంతన్ రామరాజు పాల్గొన్నారు.ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ. పోరాటాల స్ఫూర్తి ప్రదాత, గొప్ప ప్రజాస్వామిక మానవతావాది కొండా లక్ష్మణ్ అని కొనియాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915వ. సంవత్సరంలో ఇదేరోజు జన్మించిన కొండా లక్ష్మణ్ తన జీవితం యావత్తు సమాజానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం మొదలు తొలిదశ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమ వేదిక కోసం జలదృశ్యంలోని తన ఇంటినే దానం చేసిన కలియుగ దానకర్ణుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రిపడవినే త్యాగం చేసిన బాపూజిని గత బీఆరెస్ సర్కార్ మర్చిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కొండా లక్ష్మణ్ సేవలను గుర్తించి చేనేత పరిశ్రమకు తన పేరును పెట్టడం హర్షణీయమన్నారు. తమ పదేళ్ల పాలనలో ఉద్యమకారులను ఈసాదించిన చరిత్ర బీఆరెస్ ది అయితే ఉద్యమకారులను గుర్తించిన చరిత్ర కాంగ్రెస్ దే అన్నారు. బీసీలను అన్ని రంగాల్లో అనగ దొక్కిన నీచ చరిత్ర బీఆరెస్ ది అయితే సంక్షేమ పథకాల ద్వారా సబ్బండ వర్గాల అభ్యున్నతికి నడుబిగించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ది అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు యాధికి రాని బీసీ జన గణన అంశాన్ని ఇయ్యాల మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని ఆనందం వ్యక్తంచేశారు. ఏదేమైనా కొండా లక్ష్మణ్ బాపూజీ భౌతికంగా మనమధ్య లేక పోయినా వారు చూపిన పోరాట స్ఫూర్తి తెలంగాణ భవిష్యత్ తరాలకు దిక్సూచి అని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు నారాయణ్ సింగ్, పద్మశాలి సంఘం నాయకులు కొండి సాయికిరణ్ నేత, దొంతు నరేష్ నేత, దొంతు ఉమ నేతతో పాటు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి



మంగపేట, సెప్టెంబర్,21 (నిజం న్యూస్) ములుగు జిల్లా ఎటునగరం మండలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గీతిక మూడవ దినకర్మ కార్యక్రమానికి హాజరైన ములుగు జిల్లా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న మాట్లాడుతూ చిన్నారి దీపిక మృతి నన్ను చాలా కలత చిందించింది ఏది ఏమైనప్పటికీ వారి కుటుంబాన్ని చాలా నిరుపేద కుటుంబం ఇల్లు కూడా లేని దుస్థితి లో వారి కుటుంబం జీవనం సాగిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు కొందరు నాయకులకు వీరు సంప్రదించగా స్పందన కరువై మూడు గంటల పాటు ఎంజీఎం ఆసుపత్రి నందు చిన్నారి దీపిక మృతదేహంతో మూడు గంటలు నిరీక్షించారు ఈ విషయాన్ని చిన్నారి గీతిక తండ్రి భావ ఉద్రే గానికి లోనయ్యారు తదుపరి వేరే వారి ఇచ్చిన సమాచారం మేరకు భూక్య జంపన్న కి సమాచారం ఇవ్వగా వారు తక్షణమే స్పందించి సంఘటన స్థానానికి చేరుకొని అంబులెన్స్ మాట్లాడి వారి స్వగ్రా అనుమానికి పంపించారని పేర్కొన్నారు..... భూక్య జంపన్న కి వారి కుటుంబ సభ్యుల తరపున ప్రతిక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా జంపన్న మాట్లాడుతూ వారికి ఉండడానికి ఇల్లు లేని దయనీయమైన స్థితిలో ఉన్నారు కావున ఇకనైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉండడానికి బెడ్ రూమ్ ఇల్లు సాంక్షన్ చేపించగలరని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు రాజు ,ఎండి పాషా ,మందస్ సాగర్ ,కోడిపక్క మహేందర్ ,హేమంత్ ,కిషోర్ ,సాగర్ ,రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క సహకారంతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యం....

- ఏటూరు నాగారం లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు అభినందనీయం.
- జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



మంగపేట,సెప్టెంబర్,21(నిజం న్యూస్)రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ శిశు శాఖ మంత్రి సీతక్క సహకారంతోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఏటూరునాగారంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తూ ముప్పై ఐదు మంది అగ్నిమాపక సిబ్బందిని మంజూరు చేయడం, ములుగు జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీకి నాలుగు వందల ముప్పై మూడుమంది సిబ్బందిని మంజూరు చేస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల సాంబశివరెడ్డి హర్షం వ్యక్తం చేశారు ఏటూరు నాగారం లో అగ్ని మాపక కేంద్రం ఎన్నో దశాబ్దాల కల అని అది నేడు మంత్రి సీతక్క సహకారంతో ఆచరణలో సాధ్యమైందని వెనుకబడిన ములుగు జిల్లాకి మెడికల్ కళాశాల ఏర్పాటు పూర్తి స్థాయిలో సిబ్బంది మంజూరు చేసి జిల్లా అభివృద్ధిపై మంత్రి సీతక్క తనదైన చెరగని ముద్ర వేశారని సాంబశివరెడ్డి సీతక్క సేవలను కొనియాడారు ములుగు జిల్లా అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ మంత్రులకు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు అధికారులకు ప్రభుత్వానికి ములుగు జిల్లా ప్రజల తరపున మరియు కాంగ్రెస్ పార్టీ తరపున సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి సీతక్క చొరవతో త్వరలోనే ఏటూరు నాగారం కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల సెంటర్ బస్ డిపో మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని సాంబశివరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు

## రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో... స్వచ్ఛతాహీ సేవ-2024



రామగుండం సెప్టెంబర్ 21, నిజం న్యూస్. స్వచ్ఛతా హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా... శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థినీ విద్యార్థులతో రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు,హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా,ఎన్ ఎస్ ఎస్ ,ఎన్ సి సి కో కో ఆర్డినేటర్లు కిరణ్మయి , నరేష్,అజయ్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో అత్యధిక బహుమతులు సాధించిన విద్యార్థులు



మంగపేట,సెప్టెంబర్, 21(నిజం న్యూస్) ఎస్ జి ఎఫ్ మండల పాఠశాలల స్థాయి క్రీడా పోటీలను మణుగూరులోని జడ్పీహెచ్ఎస్ లో గురువారం, శుక్రవారం నిర్వహించారు.ఈ క్రీడా పోటీలు ముగిశాయి మండల స్థాయి క్రీడా పోటీలలో మణుగూరు మండలంలో గల మహాత్మ జ్యోతిబాపూలే మణుగూరు బాలుర పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు.ఈ క్రీడా పోటీలలో భాగంగా విద్యార్థులు కబడ్డీ కోకో వాలీబాల్ రన్నింగ్ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు అంతేకాకుండా ఓవర్ ఆల్ ఛాంపియన్షిప్ “ని కూడా పొందుకున్నారు. జోనల్ స్థాయిలో సెలెక్ట్ కావడం జరిగింది బహుమతులు సాధించిన విద్యార్థులను ఖమ్మం జిల్లా కొత్తగూడెం బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ బ్యులారాణి మణుగూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి రజిని ప్రత్యేకంగా అభినందించారు పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ బహుమతులు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు ,ఏటీపీ సుమలత, ఉపాధ్యాయ బృందము విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## గర్భస్థపూర్వ, పిండలింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21, (నిజం న్యూస్) ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ మురళీధర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కమిటీ చైర్మన్ అధ్యక్షతన గర్భస్త పూర్వ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశ%శీ% నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లావైద్యాధికారిమాట్లాడుతూలింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎం టి పీచట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు.ఎం టి పీ చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపుపొందినఆసుపత్రులలోఅవకాశంకల్పించిందన్నారు. జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం,ఎం టి పీ కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం, అటువంటి వారిని గుర్తించి తగినచర్యలుతీసుకోవడంజరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్లనిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలలో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలునిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం మాట్లాడుతూ, ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5 తేదీ లోపల ఫామ్. ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యలయంలోసమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జగదీశ్వర్, సి డి పి ఓ. శిరీష, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, గవర్నమెంట్ ప్లీడరు వెంకటస్వామి ,జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, కే. వి. రాజు , రామకృష్ణ ,అరుణ్ తదితరుల పాల్గొన్నారు.

## సామాజికమాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి...

- ఇన్ స్టాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు.
- రఘు ను అభినందించి,సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.





కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్, 21:సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని,సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు.ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్టాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు.పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు ఆ.. అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది.ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్ లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు.మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య,కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం,ఆపదలో,ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు.మత్తుమందుల వాడకం, గంజాయి,బెల్లం వంటి నిషేధితవస్తువుల అక్రమరవాణా,సైబర్ నేరాల నియంత్రణ,ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు.తనను గుర్తించి అభినందించి,ఆశీస్సులు అందించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు గంగరబోయిన రఘు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సర్వయ్య,కురవి ఎస్ఐ సతీష్,దుడ్డెల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కెసియ తండాలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

### - ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,(నిజం న్యూస్) మహబూబాబాద్ మండలం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న, జంగిల్ గొండ కొత్తూరు సబ్ సెంటర్లో , కేసియా తండా లో బానోతు నరేష్ 32 సంవత్సరాల వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ రావటంతో, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి శనివారం తండాలోని వారి ఇంటిని సందర్శించి ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పరిశీలించి, అలాగే తండాలోని 34 ఇండ్లను సర్వే చేపించి, 162 పాపులేషన్ లో నలుగురు జ్వరంతో ఉండటంతో వారికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి కిట్లతో రక్తపరీక్ష చేయగా నెగిటివ్ రిపోర్టు వచ్చినదని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేసి, గ్రామాల్లో ఫ్యాగింగ్, స్ప్రే చేయమని బ్లీచింగ్ చల్లుటకు గ్రామ కార్యదర్శి కి తెలిపారు. ఎవరికైనాఏమైనాఆరోగ్యపరమైన ఇబ్బందులుగా ఉన్నట్లయితే 108 వాహనాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలి శెట్టి రామకృష్ణ, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ పద్మ, సిస్టర్లు కవిత, శ్రీలక్ష్మి, ఆశ నీలమ్మ, కారోబార్ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆశ్చర్యకొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

### - కందగట్ల నరహరి



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 21 నిజం న్యూస్ సంగెం మండల కేంద్రంలో క్రీ. శ. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన పద్మశాలీలు. ఈ కార్యక్రమానికి సంగెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో కందగట్ల నరహరి పద్మశాలి గ్రామ అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు మల్లు దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీ పడకుండా హైదరాబాదు నడి ఒడ్డున జల దృశ్యంలోని తన సొంత భూమిని ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఆశయంగా పోరాటంలో ప్రజలందరి నిలువ నీడ కోసం తృణప్రయంగా ఇచ్చిన తెలంగాణ పోరాట యోధుడు మూడు తరాల ఉద్యమ నాయకుడు తెలంగాణ శ్వాసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని 1969లో త్యాగం చేసి 90 ఏళ్ల వయసులో జంతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చల్లిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ అని అన్నారు అలాంటి ఎందరో త్యాగాల తుందుకు మనందరి మనం పోరాడుతూనే ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ గాంధీ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఆశ్చర్యకొండ లక్ష్మణ బాపూజీ మన పద్మశాలి ముద్దుబిడ్డ అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం సభ్యులు ఇప్పకైలా రమేష్ బాబు విజయ్ ప్రకాష్ మనోహర్ పేరాల లక్ష్మీ నరసయ్య కృష్ణమూర్తి కందగట్ల సంపత్ బిట్ల శ్రీనివాసు రామకృష్ణ లక్ష్మణ్ తిరుపతి వేణు ప్రసాద్ కటకం బిక్షపతి కోదాటి సత్యం నల్లరాజు శివశంకర్ పులిపాటి మధుసూదన్ తదితరులు పద్మశాలీలు పాల్గొన్నారు

## విస్తృతంగా పోలీసుల తనిఖీలు



ఏటూరు నాగారం సెప్టెంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో శనివారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో సివిల్స్ సిఆర్పి ఆఫ్ పోలీసులు . సరిహద్దు ప్రాంతాలు. ప్రధాన కూడలిలు అడవి గ్రామాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శబరిష్. ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మావోయిస్టు వారోత్సవాలనుపురస్కరించుకొని ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో స్వేచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం




### - ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా కురవి గ్రామాన్ని చేయాలి.

### - ప్రభుత్వ నర్సింగ్ కళాశాల,మహబూబాబాద్ ప్రిన్సిపాల్ ఎం.లీల.

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,21:ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా కురవి గ్రామాన్ని చేయాలి అన్ని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల,మహబూబాబాద్ ప్రిన్సిపాల్ ఎం.లీల అన్నారు.ఆమె అధ్యక్షతన బీఎస్సీ(ఎన్) నర్సింగ్ ప్రధమ మరియు ద్వితీయ విద్యార్థులు విద్యార్థినిలు,ఉపాధ్యాయునులు స్వేచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాని నిర్వహించారు.శనివారం ఎన్ఎస్ఎస్ విభాగంలో కురవి గ్రామం ఎంచుకొని ఆలయ ప్రాంగణం,బస్టాండ్ లో మార్కెట్ ఏరియాలో ప్లాస్టిక్ సేకరణ చేశారు.దీనితోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా కురవి గ్రామాన్ని చేయాలని గ్రామ ప్రజలకు పర్యావరణ పరిశుభ్రంత నినాదాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ రమాదేవి,శ్రీరిష,రామారావు,చంద్రరీక,రోహిణి,హరిణి,నవత,తదితరుల పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ని వినియోగించుకోవాలి



ఏటూరునాగారం (ములుగు) సెప్టెంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు తేదీ, 28.09.2024 నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ రోజునపోలీస్అధికారులు,రెవెన్యూ అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులు తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్..వి.పి. సూర్య చంద్ర కళ గారు మాట్లాడుతూ తేదీ 28:09:2024 రోజున ములుగు జిల్లా వ్యాప్తంగానిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి ములుగు పోలీస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, మరియు ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలనితెలియజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయిననూ న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ములుగు, టి. కన్నయ్య లాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, డి. రామ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ములుగు దివాకరా. టి. ఎస్., ఐ.ఏ. ఎస్, డా,, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ములుగు శబరిష్. పి. ఐ. పి. ఎస్., ఆర్. డి. ఓ. ములుగు. సత్య పాల్ రెడ్డి,ఎస్. డి. పి.ఓ. ఎన్. రవీందర్, మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక కేంద్రంలో శబ్దాన్ని కలిగించే, సైలెన్సర్లు కలిగిన వాహనాలను వాడరాదు ట్రాఫిక్ సిఐ




రామగుండం సెప్టెంబరు 21,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: శనివారం రోజున రామగుండం పారిశ్రామిక కేంద్రంలో శబ్దం కలిగించే వాహనాలను తనిఖీ చేయడం జరిగింది.శబ్దం కలిగించే వాహనాల, సైలెన్సను తీసివేయడం జరిగింది.అట్టి వాహన యజమానుల పై,ఫైన్ వెయ్యడం జరిగింది. రామగుండం పారిశ్రామిక ప్రజలు శబ్దం వచ్చే వాహన సైలెన్సర్లను ఉపయోగించకూడదని,ప్రజలకు తెలియపరచడం జరిగింది.ఎట్టి పరిస్థితుల్లోనూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు గాని ఇతరులు గాని,ప్రజలకు ఎక్కువ శబ్దాన్ని కలిగించే వాహనాలు వాడ రాదని,ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.మరియు ఆటో స్టోర్ యజమానులు, మెకానిక్ షాప్ ఓనర్లు,శబ్దం వచ్చే సైలెన్సను రిపేర్ చేయకూడదు. అమ్మ రాదు.అమ్మినచో చట్టపకారం చర్య తీసుకుంటామ నీ. రామగుండం సీఐ పి.రాజేంద్రప్రసాద్,ఎస్సై హరిశేఖర్ తెలియజేయడం జరిగింది.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియు ధ్యేయం

### - పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సంకాబద్రి నారాయణ.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,( నిజం న్యూస్)ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియుటిఎస్ పనిచేస్తుందని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంక బద్రి నారాయణ అన్నారు. మహబూబాబాద్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా గత 52 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల అనేక సమస్యలను పిఆర్టియు పరిష్కరించినదని,కౌన్సిలింగ్ విధానాన్ని తీసుకొచ్చి ఉపాధ్యాయులకు అనుకూలమైనటువంటి ప్రదేశాలకు వెళ్లేలా, అప్రెంటిస్ వ్యవస్థ రద్దు, చైల్డ్ కేర్ లీవులు, ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయపోస్టులు, ప్రాథమిక పాఠశాలకు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయ పోస్టులు, ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్,ఫిజికల్ సైన్స్, పండిట్ల అప్గ్రేడేషన్ ,వంటి ఎన్నో జటిలమైన సమస్యలను పిఆర్టియు ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించిందని రాబోయే కాలంలో మంచి 50% ఫిట్మెంట్తో పిఆర్సి వచ్చే విధంగా కృషి చేస్తామని, ప్రభుత్వ హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ వ్యవస్థను రద్దు చేసి ఓ పి ఎస్ ను ప్రవేశపెట్టేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలు రావడానికి కృషి చేస్తామని, ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఎంఈఓ ,డైట్ లెక్చరర్ వంటి పదోన్నతులు వచ్చేలా ప్రయత్నం చేస్తామని, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ,కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఎంఆర్సి సిబ్బందికి ,మినిమం టైం స్కేల్ ఇప్పిస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా వివిధ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్నటువంటి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు మోడల్ స్కూల్ సిబ్బందికి హెల్త్ కార్డులు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ మండల శాఖకు, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మహబూబాబాద్మండలశాఖఅధ్యక్షులుగా భూక్యా రామోజీనాయక్ , ప్రధాన కార్యదర్శిగా, కాపరబోయిన సుజాత,అసోసియేట్ ,అధ్యక్షులుగాకే నాగరాజు , ఉపాధ్యక్షులుగా,బి విజయ్ ,బి ,కౌసల్య , కార్యదర్శులుగా, వి.మధు,ఓ.సుశీల, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మండల శాఖ మాజీ అధ్యక్షులు కళ్ళెం వెంకట్ రెడ్డి ,రాష్ట్ర బాధ్యులు టీ మురళీధర స్వామి, బి గీత,వై ఉమాదేవి, జి హల్యా నాయక్, పి.విజయ్ కుమార్,కే. కనకయ్య, మహమూద్ అలీ , వి .శ్యామలా దేవి , వై.గాయత్రి,పల్లా వెంకన్న, ఎన్నికల అధికారులుగా శ్రీధర్, సీతారాములు వ్యవహరించారు..మరియు జిల్లా బాధ్యులు శంకర్ ,అశోక్, లక్ష్మా రెడ్డి,భోజన్ , సంగీత, భవాని, అనిత,వాణి సత్యనారాయణ రెడ్డి, హేమన్ రెడ్డి, ఇతర మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ను కలిసిన చేతన ఫౌండేషన్ చైర్మన్ ఎన్ ఆర్ ఐ వెనిగళ్ల రవి కుమార్ బృందం



బయ్యారం:సెప్టెంబర్. 21. (నిజం చెపుతాం )చేతన ఫౌండేషన్ చైర్మన్ ఎన్ ఆర్ ఐ వెనిగళ్ల రవికుమార్ తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ను వారి కార్యాలయంలో కలిసి రాష్ట్రంలో చేతన ఫౌండేషన్ సేవలను వివరించినట్లు బయ్యారం మండల కేంద్రంలోని మాధురి డెకరేటివ్ టైల్స్ చేతన ఫౌండేషన్ నాయకులు వెనిగళ్ల అనిల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా నిరుపేదలకు,చదువుకునే విద్యార్థులకు ఉద్యోగ ,ఉపాధి కల్పనకు సహకారం అందిస్తామని,తెలంగాణ ప్రభుత్వం చేతన ఫౌండేషన్ సహాయ సహకారాలు తీసుకుంటుందని మంత్రి సీతక్క పేర్కొన్నట్లు తెలిపారు.ఈ మధ్య కాలంలో ఉమ్మడి వరంగల్ ,ఖమ్మం జిల్లాలోని వరద ప్రాంత బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన దానిపై ఫౌండర్ ఎన్ ఆర్ ఐ రవి కుమార్ ని మంత్రి అభినందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన బాలుడిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారి అదేశాల మేరకు గాలిపల్లి లోని బిసి వెల్ఫేర్ హాస్టల్ లో పాము కాటుకు గురైన బాలుడుని శనివారం రోజున ఎల్లారెడ్డిపేటలో చికిత్స పొందుతున్న ఆసుపత్రి లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.బాలుని తల్లికి ధైర్యం చెపుతు ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు. మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,ఏ ఎం సి డైరెక్టర్ తాట్ల వీరేశం, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ల భరత్ తదితరులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోబీఇందిరా మహిళా శక్తి లబ్ధిదారులు ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారుశనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మదర్ యూనిట్ మరియు పెరటి కోళ్ళ పెంపకముపై లబ్ది దారులకు మరియు సిబ్బందికి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు తగిన ఉపాధి మార్గాల కోసం జిల్లాలో 9 మదర్ యూనిట్లను, ఒకొక్క యూనిట్ విలువ రూ.2.91 లక్షలు, పెరటి కోళ్ల యూనిట్లు 1125, యూనిట్ విలువ రూ. 15 వేలు ఎంపిక చేసినట్లు తెలిపారు.లబ్ధి పొందిన మహిళా సంఘాలు వంద శాతం ప్రగతి సాధించాలని అన్నారు. బ్యాంక్ లింకేజి క్రింద తీసుకున్న రుణాలను వంద శాతం రికవరీ చేయాలని సీసీ లను ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో ములుగు జిల్లా ముందుండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిబాలస్వామి, జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య, ఏ పి ఎం లు, సి సి లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబం కు 20,000 ఆర్థిక సహాయం

దాతలకు రుణపడి ఉంటాం:- సయ్యద్ వహీద్. ఏటూరునాగారం సెప్టెంబర్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగుజిల్లాఏటూరునాగారం గ్రామం కు చెందిన చిన్నారి కంకణాల గీతిక గత కొన్ని రోజులుగా విష జ్వరంతో బాధపడుతూ ఎంజియం హాస్పిటల్ మరణించినది. ఈ విషయాన్నీ బ్లడ్ డోనర్స్ ఉపాధ్యక్షులు మెరుగు హరీష్,బ్లడ్ డోనర్స్ కార్యదర్శి మల్యాల పవన్ , మహమ్మద్ మున్నా ద్వారా తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ దాతల సహాయం తో 20,000 రూపాయలు సమాకూర్చి అట్టి రూపాయలను వారి ఇంటి వద్దకు వెళ్లి, వారిని పరామర్శించి వారికీ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనర్స్ సభ్యులు మల్యాల పవన్, మహమ్మద్ మున్నా, అజాహర్, రాజేందర్, తాటి వంశీ, బండారి హరికృష్ణ, పలక యశ్వంత్, దుగిని నవీన్, రానుబోయిన రాజు, ఆవుల లక్ష్మీనారాయణ, రెడ్డిరాము, కుడుదుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు పితృ వియోగం

### - మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పరామర్శ.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,( నిజ%శీ% న్యూస్)మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవ్లా నాయక్ మరణించగా, వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్నిపరామర్శించిన. మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,నాయిని రంజిత్ , తేళ్ల శ్రీను , ముత్యం వెంకన్న , నూనవత్ అశోక్ , మార్నేని రఘు , ఆవుల వెంకన్న , డౌలాగర్ శంకర్ , అంబాల శివకుమార్ తదితరులు ఉన్నారు.

## గార్ల మండలంలో దిగ్విజయంగా పోషకాహార వారోత్సవాలు



గార్ల, సెప్టెంబర్ 21, నిజం న్యూస్:- డోర్నకల్ ప్రాజెక్ట్ పరిధిలోని గోపాలపురం సర్కిల్ పరిధిలోని అంగనవాడీ టీచర్లు అందరూ కలిసి పిని రెడ్డి గూడెం అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ప్రాజెక్ట్ అధికారికి శ్రీమతి, లక్ష్మి మరియు సర్కిల్ సూపర్ వైజర్ శ్రీమతి, సంపూర్ణ పాల్గోని గర్భిణి బాలింతలు తీసుకును పౌష్టికాహారం గురించి అర్థమయ్యేటట్లు వివరించడం జరిగింది. తదనందరం గర్భిణులకు సామాహిక శ్రీమంతాలు నిర్వహించారు. విద్యతోపాటు పౌష్టికాహారం దేశానికి వెలుగునిస్తుందని పౌష్టికాహార ఆరోగ్యవంతమైన ప్రాముఖ్యతను వివరించారు. కార్య క్రమంలో అంగనవాడీ టీచర్లు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రాముఖ్యతను గర్భిణీ, బాలింతకు మరియు స్థానికులు వివరించారు. ఈ కార్యక్రమంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రక్ పాండేజిక్ మండల కమ్యూనిటి మొబిలైజర్ రమేష్ తదితరులు పాల్లోని బాల్యవివాహాలపై అవగాహన కూడా కల్పించ నైనదీ,

## లేబర్ కార్డు ఉన్న ప్రతిఒక్కరు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి




నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 21(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణ ప్రజలు ఆదివారం రోజున ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లేబర్ ఆఫీస్ మరియు సి ఎస్ సి హెల్త్ కేర్ వారి నేతృత్వంలో నర్సంపేట లో ఉన్న మున్సిపల్ ఆఫీస్,బొంద బడి సర్వాపురం వద్ద 50 రకాలకు పైగా ఉచిత అరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది కావున లేబర్ కార్డ్ (భవన నిర్మాణ కార్మిక సంక్షేమ) వున్న ప్రతి ఒక్కరూ, లేబర్ కార్డ్ తీసుకొని వచ్చి 50o రకాలకు పైగా ఉచిత అరోగ్య పరీక్షలు చేయించుకొగలరని కోరుతున్నాము అని జిల్లా కో ఆర్డినేటర్ హరీష్ తెలిపారు, లేబర్ కార్డు ఉండి, ప్రస్తుతానికి కార్డు మీకు అందుబాటులో లేకపోతే లిఆధార్ కార్డు ద్వారా కూడా ఈ ఆరోగ్య పరీక్షలు చెపించుకోవచ్చు అని తెలిపారు.

# గ్రామాల్లో ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( నిజం న్యూస్)గ్రామాల్లో ప్రజలకు ఏవిధమైన సమస్యలు రాకుండా వెంటనే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణికరెడ్డి అధికారులకు సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో దామరగిద్ద మరియు నారాయణపేట మండలాలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, రెవిన్యూ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పర్యటించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలలో రోడ్లు పాడైపోయయని పునరుద్ధించుటకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులతో పంట నష్టం వివరాలను వ్యవసాయ అధికారులకు సూచించారు. గ్రామాలలో మంచినీటి పైప్ లైన్లు లీకేజీ లేకుండా చూడాలన్నారు.తాను కూడా త్వరలో గ్రామాల్లో పర్యటించి అధికారుల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకుంటానన్నారు. అధికారులు ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు.ఈ సమావేశంలో అంతకుముందు వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులను మరియు గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా పిలిపించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై వారితో అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ శివారెడ్డి, డి ఆర్ డి ఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, నారాయణపేట మరియు దామరగిద్ద ఎంపీడీవోలు సుదర్శన్ సాయి లక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ముిన్సిపల్ కార్మికులను సన్మానించిన వి ఎచ్ పి నాయకులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (నిజం న్యూస్) నారాయణపేట మున్సిపల్ శ్యానిటరి కార్మికులను పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం వి ఎచ్ పి,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.గణేష్ ఉత్సవాల్లో మూడు రోజులపాటు,నిద్రహారాలు మాని పారిశుద్ధ్యం పనులు నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలుగ నీట విధులు నిర్వర్తించారనీ వారి సేవలకు గుర్తింపుగా తమవంతు కార్మికులను సన్మానించడం తమ అదృష్టమని సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రఘు రామయ్య గౌడ్,సిద్ది వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య,మెలగిరి,శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ, కిరణ్ దగే తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



వెల్గటూర్ సెప్టెంబర్ 21(నిజం చెపుతాం )వెల్గటూరు మండలం పాషిగామ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలుగా రెండున్నరేళ్లపాటు పనిచేసిన యాదలక్ష్మి, 13 ఏళ్ల పాటు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన చంద్రకళను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి, హాజరు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్, ఉపాధ్యాయుడు చిప్ప మహేష్, సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుండ మంజుల, ఎస్ఎంసి మాజీ చైర్మన్ లత, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, నాయకులు గోపతి నరేష్, శ్రీధర్, నాగరాజు, కంటెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# సివిల్ కోర్టును వెంటనే ప్రారంభించాలి

## - అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు కె బ్రహ్మం



అల్లాదుర్గం సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)గత ప్రభుత్వంలో అల్లాదుర్గం కు మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కోటను వెంటనే ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని బిజెపి నాయకులు, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు కే బ్రహ్మం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది కింద జేఏసీ ఆధ్వర్యంలో 41 రోజులు నిరాహార దీక్షలు, వివిధ పోరాటల ఫలితాల కారణంగా గత ప్రభుత్వం అల్లాదుర్గం, రేగోడు, పెద్దశంకరంపేట్, టేక్మాల్ పై నాలుగు మండలాల వివిధ న్యాయ సేవల కోసం సివిల్ కోర్టును మంజూరు కావడమే కాకుండా తాత్కాలిక భవనాన్ని కేటాయించడం, భవన మరమ్మత్తుల కోసం 20 లక్షలు ఖర్చు చేసి ఏడాది కావస్తున్న ఇప్పటికీ కోర్టును ప్రారంభించకపోవడం, విడ్డురంగా ఉందని, ఇట్టి విషయంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని అన్నారు. ప్రారంభించకపోవడానికి కారణాలు ఏమిటో తెలియదు కానీ, సుమారు 1800 వందల వివిధ కేసులు మెదక్కోటలో పెండింగ్ ఉండడం చేత , సత్వర న్యాయం జరగకపోవడం జాప్యం కారణంగా ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. దయచేసి ఇప్పటికైనా పై కోర్టును వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మరొకసారి జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( నిజం న్యూస్) అమెరికాలో దేశ విద్రోహ శక్తులతో కలిసి ప్రెస్ మీట్ లో భారతదేశం మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం వెనకాల అంతరార్థం ఏందో చెప్పాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్,జిల్లా ఇంఛార్జి ఎడ్ల కృష్ణన్న,బిజెపి జిల్లా అధ్య క్షుడు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ప్రపంచ వేదికల పైన రాహుల్ గాంధీ భారత్ ను తక్కువగా చేసి మాట్లాదుతు తప్పుడు ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా తొత్తుగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ వెంటనే భారతదేశ ప్రజానీకానికి, నరేంద్ర మోడీకి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అంటున్న రాహుల్ కు అసలు మెదడు ఉందా అని ప్రశ్నించారు.భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కట్టుబడి ఉందని, అంత్యోదయ సిద్ధాంతాన్ని కట్టుబడి పని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 'సంక్షేమ మంత్రిత్వ శాఖ' పేరును 'సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ'గా మార్చారనీ అన్నారు.ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలు ఇప్పటికీ చారిత్రక ప్రతికూలతలతో బాధపడుతున్న సమాజంలో సంక్షేమం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాదని అన్నారు.దళితు డైన బంగారు లక్ష్మణ్ ను జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ దన్నారు.భారతీయ జనతా పార్టీ ఈ దేశానికి అత్యధిక ఎస్సీ ఎంపీలను అందించిన ఏకైకపార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఎమ్మెల్యేలను, సర్పంచులను అందించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ గురించి దేశంగురించి,దేశాన్ని,దళితులను అభివృద్ధి దిశగా తీసుకె ళ్లడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు టి.ఆశప్ప,జిల్లా కార్యదర్శి గోపాల్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకట య్య,మండల నాయకులు వై.నారాయణరెడ్డి,ఎస్.లక్ష్మన్,భింరాజ్,గజేంద్ర,సూరి,రాజు,సురేష్,లింగరాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ రావు నగర్ లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,( నిజం న్యూస్) గణేష్ నవ రాత్రుల సందర్భంగా ప్రశాంత్ నగర్ హైటెన్షన్ లైన్ దెగ్గర నియో ఫ్రెండ్స్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన చేసినా మహా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మందముల పరమేశ్వర్ రెడ్డి గారు,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటి నిర్వాహకులు షణ్ముఖ్ ,విజయ్ భూపతి ,మనోజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజి రెడ్డి ప్రసాద్ విట్టల్ ,భూపాల్ రెడ్డి ,పవన్ మల్ రెడ్డి నర్సింహా ,బాబు ,శివ,పూర్ణ యాదవ్ రాకేష్ యాదవ్ ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో డ్రైనేజీ సమస్యల పై పర్యటించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 ( నిజం న్యూస్) రామంతపూర్ డివిజన్ శ్రీనివాసపురంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్ల ను ప్రారంభించిన అనంతరం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తో కలిసి కాలనీలలో డ్రైనేజీ సమస్యలపై పర్యటించారు, రామంతపూర్ సత్యనారాయణ స్వామి టెంపుల్ పద్మశాలి సంఘ భవనం, నేతాజీ నగర్ రోడ్లు చెత్త సేకరణ ప్రతి ఒక్కరికి కలిసి చెత్త బండ్లకు చెత్త ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేని విషయంలో ఫైన్లు వేస్తామని కమ్యూనిటీ హాల్ నీటి వసతి పై స్థానికులతో చర్చించి సమస్యల పై అధికారులతో మాట్లాడి తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు, డ్రైనేజీ సమస్యపై అవసరమైతే నూతన లైను కూడా వేయిద్దామని అన్నారు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



భద్రాచలం సెప్టెంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపంపిణీకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుభద్రాచలం మండలం కి చెందిన కృష్ణవేణి ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా అక్షరాల ఆరవై వేల రూపాయలు (60,000రూ,,లు) చెక్కురావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుసంబంధితలకు అందజేసారు.వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకిధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఎండి నవాబ్, నర్రా రాము, రాజ శేఖర్, మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21,( నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.రామంతా పూర్ శ్రీనివాస పురం లో 77 లక్షలతో %జజ% రోడ్డు మరియు %ూఔఱ% పనులకు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు తో కలిసి శంకుస్థాపన చేశారు.ఉప్పల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను అని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సూరం శంకర్ ,పవన్, చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాళ్ల గూడెంలో అన్నదాన కార్యక్రమం....



చర్ల సెప్టెంబర్ 21( నిజం న్యూస్) మండలంలోని రాళ్ల గూడెం విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద ఎక్సెలెంట్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం శనివారం జరిగింది కార్యక్రమానికి మండల అభివృద్ధి శాఖ అధికారి ఎంపీడీవో బి ఈదయ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో సాంబశివరావు సి ఓ నాగరాజు. గ్రామపంచాయతీ కార్యదర్శులు. ఎక్సలెంట్ కమిటీ సభ్యులు కోరం నాగేంద్ర బజ్జర్ల అనిల్ కుమార్. సిద్ధిబోయిన భద్రాద్రి. కోరం ప్రకాష్.పూనెం మంగరాజు. ధర్మరాజుల నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# అసెంబ్లీ ఆవరణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

## - కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి అర్పించిన
## - పద్మశాలి సంక్షేమ సంఘం



భద్రాద్రి కొత్తగూడెం: సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి భవనంలో శనివారం నాడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం.తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల కోసమే జీవించారని స్వతంత్ర ఉద్యమంలో తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి ఉద్యమానికి ఊపిరి పోసిన మహానేత అని కొనియాడారు . ఆయన తెలంగాణ కోసం తన పదవిని సైతం త్యాగం చేసిన మహా నీయుడని అలాంటి మహానీయుడు మన కులంలో పుట్టటం మన అదృష్టం అని అన్నారు. ఆయన ఆశయాలు త్యాగాలు మనందరం ఆదర్శవంతంగా తీసుకోవాలని అన్నారు . కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణంలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వరపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజ ,ట్రెజర మెరుగు రవీంద్రనాథ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ కుర్రి నరసింహారావు, జీవి, దాసరి అనిల్ కుమార్, సురేష్ ,సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, గంగిశెట్టి శ్రీనివాస్, ఆమంచి సతీష్ , కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బిస్కెట్ ప్యాకెట్స్, అరటిపండ్లు పంపిణీ



చర్ల సెప్టెంబర్ 21 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సత్యనారాయణపురం ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల క్రీడా ఎంపిక పోటీలు శనివారం సత్యనారాయణపురంలో ఉత్సాహంగా జరుగుతున్నా సందర్భంగా క్రీడాకారులకు చర్ల కు చెందిన కురుకుందుల ఏడుకొండలు, జితేంద్ర కుమార్, వంశీ సాయిలు క్రీడాకారులకు బిస్కెట్ ప్యాకెట్స్, అరటిపండ్ల ను పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ క్రీడా పోటీలను ఉపయోగించుకొని మంచి క్రీడాకారులుగా తయారై జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో సెలెక్ట్ అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే క్రీడాకారులకు బిస్కెట్ ఫ్యాకెట్స్,అరటిపండ్లు పంపిణి చేసినవారికి క్రీడాకారులు,పిడిఎస్ పిఈటీలు శ్రీను, వెంకటనారాయణ,బాబురావు, హేమ,శంకరమ్మ,రాజ్ కుమార్,రవి కుమార్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాహనాల ముమ్మర తనిఖీలు..




చర్ల సెప్టెంబర్ 21 (నిజం న్యూస్) సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు మావోయిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాల నాలుగు రాష్ట్రాల్లో పోలీసులు అప్రమత్త మయ్యారు సీఐ రాజు వర్మ నేతృత్వంలో ఎస్ఐ నర్సిరెడ్డి వాహన తనిఖీలు ముమ్మరం చేశారు భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారి లో వచ్చిపోయే వాహనాలను తనిఖీలు చేశారు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించి వదిలివేశారు

# శ్రీ శ్రీ శ్రీ వినాయక మహోత్సవ అన్నప్రసాదాకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం






భద్రాచలం సెప్టెంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సుభాష్ నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ వినాయక మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం స్వామి వారి అన్నదాన ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, మండల నాయకులు నర్రా రాము, నక్కా ప్రసాద్ , పంజా సునీల్, మల్లెల లోకేష్, కావురి గోపి, పెయింటింగ్ గోపి, ప్రసాద్ మహిళ నాయకురాలు కాసింబీ, అనురాధ, సత్యవాణి, మైథిలి బి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత...



సెప్టెంబర్:21బీ(నిజం చెబుతాం న్యూస్)బీపాల్వంచబీజిల్లాలో ఈ నెల 17 నుంచి చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా యువజన క్రీడలు, జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్ర డిగ్రీ కళాశాల ఆవరణలో క్రీడాకారులకు కావలసిన విశాలమైన స్థలం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ నిధుల నుండి రన్నింగ్ ట్రాక్, హాకీ కోర్టు, వాలీబాల్ కోర్టు, స్విమ్మింగ్ పూల్, అన్ని రకాల క్రీడలకు సంబంధించిన సదుపాయాలు సమకూర్చుతామని తెలిపారు.కళాశాలలో పూర్వం చదువుకున్న విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు అందరూ సమిష్టిగా పనిచేసి కళాశాల మైదానాన్ని క్రీడాకారులకు మరింత సౌకర్యవంతంగా తయారు చేద్దామన్నారు. కళాశాల మైదానంలో పెరిగిన పిచ్చి చెట్లు గడ్డి పొదలు, పంచాయతీ సిబ్బందితో పాటు కళాశాల విద్యార్థులు కలిసి తొలగించాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో మహిళలు తడి, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని దానివల్ల ప్రభుత్వానికి సహాయపడిన వారు అవుతారని అన్నారు. ప్రజలు, అధికారులు శానిటైజేషన్ సిబ్బంది సహకారం వల్ల అతి కొద్ది కాలంలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పరిశుభ్ర జిల్లాగా మార్చేందుకు కృషి చేద్దామని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతే మనందరి బాధ్యతగా ముందుకు సాగాలని అని కలెక్టర్ అన్నారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాల్లోని ఖాళీ స్థలాలు, పార్కులను అభివృద్ధి పరిచి పిల్లలు ఆడుకోవడానికి వీలుగా మారుస్తామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో ప్రజలు ప్రముఖ పాత్రను పోషించేందుకు గాను ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా యువజన క్రీడా అధికారి పరందామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, విద్యాశాఖ నుండి సైదులు, ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో బీవీ చలపతి, ఎన్ఎస్ఎస్ అధికారి పూర్ణచందర్, హాకీ కోచ్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ఎస్.కె అమ్రిన్ ను అభినందించిన భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్

## - భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి




భద్రాచలం సెప్టెంబర్ 21 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆగస్టు 31న జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో 74 కేజీల విభాగంలో భద్రాచలం సిటీ స్టైల్ జమ్ కు చెందిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కాంస్య పతకం సాధించడం జరిగింది. ఆగస్టు 7వ తేదీన రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలలో ఎస్.కె.అమ్రిన్ బంగారు పతకం సాధించింది. ఈ పతకాలు సాధించిన ఇద్దరిని,భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ అభినందించడం జరిగింది. ఎస్.కె.అమ్రిన్ గతంలో జిల్లాస్థాయి జావలిన్ త్రో లో,15 పతకాలు మరియు రాష్ట్రస్థాయిలో 8 పతకాలు సాధించడం జరిగింది. వచ్చే నెల అక్టోబర్ 19 20 తారీకులలో గుంటూరులో జరిగే జాతీయస్థాయి జావలిన్ త్రో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఇటీవల ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో వచ్చిన కాన్స్టేబులల్స్ కి ప్రథమ చికిత్స చేసినందుకు డాక్టర్ ని కూడాప్రత్యేకంగాఅభినందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ,క్రీడలు శరీర దారుఢ్యాన్నిఇవ్వడమే కాకుండా, మానసికధైర్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని, సోదర భావాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులనుపట్టణంలోని,ప్రముఖులు, క్రీడా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు,పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి తదితరులు అభినందించారు.

# పి ఏ సి చైర్మన్ గా పదవి భాద్యతలు స్వీకరించిన అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, 21 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- అభినందనలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.నూతన పి ఏ సి కమిటీ చైర్మన్ గా శాసనసభ కమిటీ ఆవరణంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షములో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సభాపతి కార్యాలయంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, గాంధీని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామ్యుల్ కార్తీక్ తో, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, యువజన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ని కలిసిన పాపిరెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్



శేరిలింగంపల్లి,21 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- శనివారం పార్టీ ఆఫీసులో కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పాపి రెడ్డి కాలనీ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్, తన డివిజన్లో ఉన్న పలు సమస్యల గురించి వీధిలైట్లు, డ్రైనేజీ నియోజకవర్గ సమస్యల గురించి తెలుసుకున్నారు. దేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అభివృద్ధి పరంగా ముందుకు వెళ్లాలని సూచించారు. మీ వెంట ఎప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం మద్దతుగా ఉంటుందని చెప్పారు.

# కాన్హా శాంతివనం ఇంటర్నేషనల్ యూత్ సెమినార్ కు హాజరైన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

(షాద్నగర్ నిజం న్యూస్ ,)యువత ధ్యానం, యోగావంటి సాధనాలతో కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టి తమ భవిష్యత్తును బంగారుమయం చేసు కోవాలనే లక్ష్యంతో జరుగుతున్న ఇంటర్నేషనల్ యూత్ సెమినార్ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో జరుగుతున్న కామన్వెల్త్ యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్స్ టు కంబార్ట్ డేజార్టీఫికేషన్ (యుఎన్ సిసిడి), తెలంగాణ ప్రభుత్వం, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ( ఏ ఐ సి టి ఈ), ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్ (ఐకార్) సహకారంతో రైజింగ్ విత్ పేరుతో ఇంటర్నేషనల్ యూత్ సెమినార్ ను ఏర్పాటు చేశారు. ఈ సెమినార్కు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.




# ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం

శేరిలింగంపల్లి, 21 సెప్టెంబర్ ( నిజాం చెపుతాం ) :- ఈరోజు అనగా 21/09/2024న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశము శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 10.30 గంటలకు నిర్వహించడం జరిగింది.24/09/2024 మంగళవారం న బిఆర్ఎస్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కల్వకుంట్ల తారకరామారావుతో శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల సమావేశం ఉన్నందున అందుకు సన్నాహకంగా ఈరోజు ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి , శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్ , రామకృష్ణ గౌడ్, చెన్నం రాజు,బాబు మియా, విజయ లక్ష్మి, జమీర్,రాగం జంగయ్య యాదవ్,అంజమ్మ, గొర్రెంక సతీష్ ముదిరాజ్,శంకరి రాజు ముదిరాజ్,తిరుమల్లేష్,అనిల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. జీవిత లక్ష్యాలను ఛేదించండి

షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ సెప్టెంబర్21 శనివారం( నిజం చెపుతాం న్యూస్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యువత తమ జీవిత లక్ష్యాలను ఛేదించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలేషర్ లింగంపల్లి న్యూ హాఫీజ్ పేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ షేర్ లింగంపల్లి ట్రెజరర్ పేర్కొన్నారు జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ ఆదేశాల మేరకు శనివారం ఆఫీస్ పేట్ లోని కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్ ఉద్దీన్ మాట్లాడుతూ యువతకు విద్యార్థులకు గంజాయి మత్తు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని దానివల్ల సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు,దోపిడీలు చేయడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు మాదక ద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరు శిక్షారులని ప్రభుత్వ నార్కోటిక్స్ చట్టాలు ఈ విషయంలో చాలా కఠినంగా అమలు చేస్తున్నాయి అయినా మన చుట్టుపక్కల ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలు అమ్మే వారు ఉన్నారు కావున ఇలాంటివి మీ కంటికి కనబడిన స్థానిక పోలీసు అధికారులకు తెలియజేయమన్నారు యువత సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు సరదాగా మొదలయ్యే మత్తు మందుల వాడకం క్రమక్రమంగా మొదట్లో ఉచితంగా ఇస్తూ ఆ తర్వాత అడిగి తీసుకుంటూ ఆ తర్వాత ఇంట్లో డబ్బులు దొంగిలించి మత్తు పదార్థాలు తెచ్చుకుంటూ అది చాలా కుంటే దాని అలవాటుకు బానిసై




వస్తువులు అమ్మేస్తూ దొంగతనాలకు పాల్పడుతూ తప్పుల మీద తప్పులు చేస్తున్నారని అన్నారు మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి కోల్పోయి చదివే చదువు మీద ఆసక్తిని కోల్పోవచ్చు చేసే పని మీద ఆసక్తి కోల్పోవచ్చు మాదకద్రవ్యాలు వాడేవారు మానసిక శోభకు గురై డిప్రెషన్ లోకి వెళ్లి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు విద్యార్థులు యువత బాగుంటే దేశం బాగుంటుందని అలాగే వీటిని అరికట్టాలంటే దేశ భవిష్యత్తుకు పాటు పడాలంటే మీ చేతుల్లోనే ఉందని అన్నారు తమ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ గారు సమాజ హితం కోసం యువత భవిష్యత్తు కోసం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం అన్నారు అందుకే తాము కూడా ఆయన ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బి. గోపాల్ నాయక్, షైక్ ఖాజా పాషా, ఈసీ మెంబర్ సయ్యద్ అజీమ్ పాషా, షేక్ చంద్, సయ్యద్ నవాద్ అలీ , మహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ అజర్, జానీ, మహమ్మద్ ఫహీమ్ ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలకు దాతల సహకారం అభినందనీయం

## - మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా
## - పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ




చేవెళ్ల, సెప్టెంబర్ 21 (నిజం న్యూస్) : పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ ను అందించాలనే సదుద్దేశంతో దాతగా ఘనపురం శేఖర్ ముందుకు రావడం అభినందనీయమని దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా అన్నారు. శనివారం చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాలకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఘనపురం శేఖర్ తన తండ్రి బాలయ్య చేతుల మీదుగా వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ.. విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించడం సంతోషించదగ్గ విషయమని, ఆమధ్య పాఠశాలకు వాల్ బోర్డులను, వాటర్ డబ్బాలను అందించిన ఘనపురం శేఖర్ సేవలను కొనియాడారు. పాఠశాలల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం దాత ఘనపురం శేఖర్ మాట్లాడుతూ.. కలుషితమైన నీరు త్రాగడం వలన విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని, విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు సరఫరాకు వీలుగా ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ ను బహుకరణ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించిన ఘనపురం శేఖర్ ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయులు ఆంజనేయులు కిరణ్, సుమజ, గ్రామస్తులు ఎర్రవల్లి మల్లేష్, తెలుగు అంజయ్య, దర్శన్, రాములు, యాదయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు అభినందన

చేవెళ్ల, సెప్టెంబర్ 21 (నిజం న్యూస్) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా శంకర్ పల్లి జోన్ మోకిలలో ఈనెల 19న నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో తమ వివేకానంద విద్యాసంస్థ విద్యార్థులు ప్రతిభ కనబరిచి తొందరలోనే హైదరాబాద్ లో నిర్వహించే జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంపికయ్యారని వివేకానంద విద్యాసంస్థ చైర్మన్ కొరదాల నరేష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈసందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ఎంపికపైన విద్యార్థులు రిత్విక్, అభిషేక్, సాత్విక్ లను చైర్మన్, విద్యాసంస్థ యాజమాన్యం అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు ఈవిధమైన ప్రతిభను కనబరచేందుకు శిక్షణనిచ్చిన తమ విద్యాసంస్థ వ్యాయామ ఉపాధ్యాయులను చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. తమ విద్యాసంస్థ నుంచి దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారుచేస్తామని చైర్మన్ తెలిపారు.

# పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షులు బోడి అశోక్ కుమార్ యాదవ్...




గండిపేట్, సెప్టెంబర్ 21 (నిజం చెపుతాం): పాల ఉత్పత్తి దారులు, పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని కార్వాన్ యాదవ్ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం తాళ్ల గడ్డ శ్రీ కృష్ణ భవన్ లో విలేఖరులతో మాట్లాడుతూ నగరంలో ఉంటున్న పాల ఉత్పత్తి దారులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేదని, ఇందుకు విరుద్ధంగా ఇంట్లో 4 బర్లను పోషిస్తూ కులవృత్తి పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల పై మంచినీటిపై, పన్ను పై కమర్షియల్ పేరుతో అదనపు వసూళ్లు చేయడం దారుణమన్నారు. పేరుకు ప్రభుత్వ పశు వైద్య శాలలు ఉన్నప్పటికీ వాటి వల్ల కూడా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. గ్రామాలలో రైతుల నుంచి పాలు సేకరిస్తున్న ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ డైరీ సంస్థలు మోసపూరితంగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆవు పాలకు 50, బర్రె పాలకు కనీస ధర లీటరు కు70 అది కూడా పాల ఫ్యాట్ కాకుండా పాల ఎస్ ఎన్ ఎఫ్ ఆధారంగా పాల ధర నిర్ణయిస్తే పాడి రైతుకు లాభం చేకూరుతుందన్నారు. దూడ చనిపోయిన గేదే పాలు పితకనియ్యదని దానిని అలా వదిలేస్తే ఓ వారంలో ఆ గేదె చనిపోయే ప్రమాదం ఉంటుందని, అందువల్ల గేదెకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇంజెక్షన్ చేసి పాలు తీయాల్సి ఉంటుందని, ఇంజెక్షన్ వల్ల పాలు తక్కువ ఇస్తుందని దీనివల్ల పాడి రైతుకు నష్టం తప్ప లాభం లేదని అన్నారు. అయితే ప్రజల్లో సోషల్ మీడియాలో గేదెలకు ఇంజెక్షన్ చేసే విషయంలో అధిక పాల కోసం ఇంజెక్షన్ ఇస్తారని తప్పుడు అపోహలు ప్రచారం జరగడం బాధాకరమన్నారు. ఈ సమావేశం లో యాదవ సంఘం ప్రధాన కార్యదర్శులు బోడి అన్ను యాదవ్, సందేశ్ యాదవ్ లతో పాటు వెంకటేష్ యాదవ్, సుధాకర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, ఉమాకాంత్ యాదవ్, నాగేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరలు పాల్గొన్నారు.

# దేశసేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి.. కొండాలక్ష్మణ్ బాపూజీ

## - ఘనంగా నివాళులర్పించిన: నీలం మధు ముదిరాజ్




పటాన్ చెరు సెప్టెంబర్ 21(నిజం చెపుతాం)స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ.బాపూజీ వర్ధంతి సందర్భంగా చిట్కుల్ ఎన్.ఎమ్.ఆర్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు మరియు గొప్ప తెలంగాణ వాది, నిబద్ధత ఉన్న నాయకులు అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సత్యమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 21 నిజం, న్యూస్ ప్రతినిధి: సుభాన్ పూర్ గ్రామానికి చెందిన పోచారం సత్యమ్మ అకాల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సుభాన్ పూర్ గ్రామంలో ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోచారం సుధాకర్ రెడ్డి చిన్నమ్మ మృతి చెందడంతో గ్రామంలో రఘుమాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమ గల్ల చంద్రయ్య, గుత్తి పాండు, బండారు లింగం, మంత్రి రాజేశ్, మోతిలాల్ నాయక్, పరిగి రాఘవేందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## - బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టీ.యాదిష్.

మహేశ్వరం, సెప్టెంబర్ 22 నిజం, న్యూస్ ప్రతినిధి:భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి రక్తదాన, హెల్త్ చెకప్ శిబిరాలను మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ బస్ స్టాప్ వద్ద ఉదయం 10 గంటలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న వాళ్లకు కంటి ఆపరేషన్ లను ఉచితంగా నిర్వహించబడుతుందనిఅన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ రెడ్డి



చేవెళ్ల, సెప్టెంబర్ 21 (నిజం న్యూస్) : చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా సంతోష్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన ప్రదీప్ కుమార్ బదిలీపై ఆర్థిక నేరాల విభాగం (ఎకనామిక్ అఫెన్స్ వింగ్) గచ్చిబౌలికి వెళ్లగా శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై తాను చేవెళ్లకు వచ్చినట్లు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.